



www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNESDAY 22TH OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 201 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 22 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 201 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## అబద్దాల ప్రచారంలో ఆరితేరిన బీఆర్ఎస్

హరీష్ రావు తీరుపై మండిపడ్డ మంత్రి అడ్లూరి



# పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా

- విధి నిర్వహణలోఎందరో పోలీసుల ప్రాణార్పణం
- అమరులను సంస్మరించుకోవడం మన విధి
- అమరుల కుటుంబానికి అన్ని విధాలుగా అండ
- నిజామబాద్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి పరిహారం
- మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాల్సిందే
- ఈగిల్ టీమ్‌తో డ్రగ్స్ ముఠా అరికడుతున్నాం
- సైబర్ నేరాలపై పోలీసుల కృషి ప్రశంసనీయం
- పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భగా రేవంత్ నివాళి




హైదరాబాద్,అక్టోబర్21:

పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనుకడుగు వేయడని చెప్పారు. ఒకవైపు నెత్తురు చిందుతున్నా... మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ గోషామహల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన పోలీస్ అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు సీఎం నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని సీఎం వ్యాఖ్యానించారు. ఆ బాధ్యతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 'అక్టోబరు 21'న 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం'గా ఘనంగా నిర్వహించు కుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.విధి నిర్వహణలో



# బంగాళా ఖాతంలో అల్పపీడనం



## తెలంగాణలో ఐదురోజులు మోస్తరు వర్షాలు

హైదరాబాద్,అక్టోబర్ 21:

తెలంగాణలో రాగల ఐదురోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఇవాళ ఉదయం అల్పపీడనంగా మారిందని పేర్కొంది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ బుధవారం మధ్యాహ్నం నాటికి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకొని ఉన్న నైరుతి, పశ్చిమ వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే ఛాన్స్ ఉందని చెప్పింది. ఆ తర్వాత పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర వైపు కదులుతూ 24గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం,

## వేడెక్కిన జూబ్లీహిల్స్ ప్రచారం

దీపక్ రెడ్డికి మద్దతుగా కేంద్రమంత్రుల ప్రచారం

జూబ్లీహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అన్న బండి సంజయ్



# ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి

## ఆయోధ్యలో రామాలయం తరవాత రెండో దీపావళి ప్రజలకు దీపావళి శుభాకాంక్షలతో మోడీ ప్రస్తావన

న్యూఢిల్లీ,అక్టోబర్21:

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. ఆపరేషన్ సిందూర్ కు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు.. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుందన్నారు. 'అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని


మిగతా 2లో..




# తెలంగాణ రైజింగ్‌కు సలహాలు

## ఈనెల 25 తో ముగియనున్న సర్వే

హైదరాబాద్,అక్టోబర్ 21: తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన 'తెలంగాణ రైజింగ్- 2047 ' సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల నుండి దాదాపు మూడు లక్షలకు పైగా పౌరులు పాల్గొని

తమ విలువైన సమాచారాన్ని అందచేశారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ - 2047 ' సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున వెబ్‌సైట్ లో సందర్శించి ప్రతీ ఒక్కరు తమ సలహాలు సూచనలను అందించాల్సింగా ఒక అధికార ప్రకటనలో తెలియ చేశారు.



# పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా





వీర మరణం పొందిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి.. తొలి ప్రతిని డీజీపీ శివధర్‌కు అందించారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇటీవల చనిపోయిన ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా సాయం చేస్తాం. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇంటిస్థలం కేటాయిస్తున్నాం. పలు విభాగాల్లో మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు ఈగల్ పేరుతో బృందాలను నియమించాం. ఇటీవల అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని మిగతా మావోయిస్టులనూ కోరుతున్నానని సీఎం తెలిపారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు.గ్రేహౌండ్స్ కమాండోలు.. టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్‌లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం పొందారని చెప్పారు. అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించారని అన్నారు. మూడు రోజుల కింద నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్
కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారని గుర్తుచేశారు. భర్త ప్రమోద్ ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ సాలరీతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి రూ.16 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ వెల్ఫేర్ నుండి రూ.8 లక్షలు ఎక్స్ గ్రేషియాను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. 29-06-2008 న ఒరిస్సాలో మావోయిస్టుల దాడిలో మరణించిన 33 మంది పోలీస్ కుటుంబాలకు గాజులరామారంలో 200 గజాల స్థలం కేటాయించామన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం మా ప్రభుత్వానికి గర్వకారణమని పేర్కొన్నారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించిందని ట్ తెలిపారు. అదేవిధంగా, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందిందని చెప్పారు. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనమని చెప్పారు. ఇలాగే, ప్రజల భద్రత, శాంతిని కాపాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘ విద్రోహ కార్యకలాపాలు, మతతత్వ ఆందోళనలు, వైట్ కాలర్ నేరాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, కల్తీ ఆహారాలు, గుట్కాలు, మట్కాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు రాష్ట్రంలో పెరగనివ్వకుండా అహర్నిశలు శ్రమిస్తూ తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. నేరం చేసి తప్పించుకోలేమన్న పరిస్థితిని సృష్టించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంచిన తెలంగాణ పోలీస్ శాఖను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. తెలంగాణలో డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' వింగ్ సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తుంది. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి అనేది మా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. డ్రగ్స్ దందా వెనక ఎంతటి వారున్నా వదిలిపెట్టొద్దు అనే ఆదేశాలను జారీ చేశాం. ఒకప్పటితో పోలిస్తే నేరాల స్వభావం మారుతోంది.
సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలు, మార్ఫింగ్ కంటెంట్, డ్రగ్స్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి కొత్త తరహా నేరాలు పోలీసులకు సవాలుగా మారుతున్నాయి.మానవ నేరాలను మించి సైబర్ క్రైమ్ వార్తలు పత్రికల్లో ఎక్కువ కనిపిస్తున్నాయి.టెక్నాలజీ రూపంలో ఎదురవుతున్న సవాళ్లకు టెక్నాలజీతోనే తెలంగాణ పోలీసులు సమాధానం చెబుతున్న తీరు భేష్.. సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు డీజీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో 'సైబర్ సెక్యూరిటీ బ్యూరో'ను ఏర్పాటు చేశాం.ఈ విభాగం అత్యంత సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ దేశంలో ది బెస్ట్ గా నిలిచింది.సైబర్ నేరగాళ్ళను అరికట్టడానికి అంతర్ రాష్ట్ర ఆపరేషన్లు సైతం నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసులకు యావత్ దేశం సెల్యూట్ చేస్తోందని అన్నారు. తీవ్రవాదం, మావోయిస్టు కార్యకలాపాలు గతంలో రాష్ట్రంలో విస్తృతంగా జరిగేవి.కానీ నేడు పోలీస్ శాఖ చర్యల వల్ల శాంతి నెలకొంది.మావోయిస్టు ఉద్యమంలో ఉన్న అజ్ఞాత నాయకులను జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.ఇటీవల కొందరు మావోయిస్టు కీలక నాయకులు లొంగిపోయిన విషయం మీ అందరికీ తెలుసన్నారు. అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసిపోయి దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని సూచించారు. పోలీసు శాఖలోని పలు కీలక విభాగాల్లో అర్హత
కలిగిన మహిళా ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ పోలీసు అకాడమి, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారధ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే. రెండేసి కీలక విభాగాలను సైతం సమర్థవంతంగా నడిపిస్తున్న మహిళా ఐపీఎస్ అధికారులను చూసి తెలంగాణ గర్విస్తోందన్నారు. సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం. విధినిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్ళల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం.మెడికల్ సీట్ల లోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం.
తీవ్రవాదుల, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్ గ్రేషియాను కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐల వరకు కోటి రూపాయలను, ఎస్సై సీఐలకు కోటి 25 లక్షల రూపాయలను, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలను, ఎస్పీలకు ఇతర ఐపీఎస్ అధికారులకు రెండు కోట్ల రూపాయలకు పెంచుతూ మా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు.సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఒలంపియన్, బాక్సర్ నిఖత్ జరీన్, వరల్డ్ కప్ విన్నర్ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ కు డీఎస్పీగా ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ పోలీసుల ప్రతిష్టతను పెంచాం.
ముఖ్యంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అనేవి అత్యంత ప్రాధాన్యతో కూడిన అంశం.ఈ విషయంలో మా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తూ పోలీసు శాఖ మా అందరిలో స్ఫూర్తి నింపుతోంది.సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిన ఈ కాలంలో పోలీసుల ప్రతి అడుగు, మాట జాగ్రత్తగా ఉండాలి.'ఫ్రెండ్లీ పోలీసింగ్' అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే,చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్య పాలనలో ప్రజల హక్కులను కాపాడుతూ, వారి సమస్యలను తెలియజేసేందుకు చేపట్టే నిరసన కార్యక్రమాలకు పోలీసులు అనుమతి ఇస్తూనే, ఈ సందర్భంలో సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎంతో సున్నితంగా వ్యవహరించాలి. సమాజంలో శాంతి భద్రతలను సుస్థిరంగా ఉంచేందుకు పాటుపడే క్రమంలో విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.



# అడ్డూఅదుపులేని బంగారం ధరలు



## తులం ధర మరో మూడువేలు పెరుగుదల

హైదరాబాద్,అక్టోబర్21(ఆర్ఎన్ఎ): దేశీయ విపణిలో బంగారం, వెండి ధరలు మరోసారి భారీగా పెరిగాయి. క్రితం రోజుతో పోలిస్తే పసిడి ధర మంగలశారం దాదాపు రూ.3వేలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి పుత్తడి ధర రూ.1.34 లక్షలు దాటింది. అటు వెండి ధర కూడా కేజీపై దాదాపు రూ.4వేలు పెరగడం గమనార్హం. హైదరాబాద్‌లో 10 గ్రాముల బంగారం ధర (24 క్యారెట్లు) రూ.1,31,600 పలికింది. మంగళవారం ఆ మొత్తం రూ.1,34,500కు చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,21,000గా ఉంది. మరోవైపు కిలో వెండి ధర సోమవారం రూ.1,67,300 పలికింది. నేడు ఆ ధర రూ.1,71,200కు పెరిగింది. గతవారం రూ.1.85 లక్షల వరకు ఎగబాకిన వెండి ధర ఆ తర్వాత కాస్త తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు మళ్లీ గిరాకీ పెరగడంతో బంగారం, వెండి ధరలు మరోసారి పరుగులు పెడుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,335 డాలర్లు పలుకుతోంది. ఔన్సు వెండి ధర 51 డాలర్ల పైనే ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితి, రష్యా ఉక్రెయిన్ యుద్ధం, అమెరికా టారిఫ్‌లు, డాలర్ విలువ తగ్గిపోతుండటం వంటి పరిణామాలతో పసిడిలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గుచూపుతున్నారు. ఈటీఎఫ్ (ఎక్స్ఛేంజీ ట్రేడెడ్ ఫండ్స్)లలో, కమొడిటీస్ ఎక్స్ఛేంజీలో గోల్డ్ ఫ్యూచర్స్‌పై పెట్టుబడులు పెడుతూనే ఉన్నారు. ఇక, పలు దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తుండటం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు, రాబోయేది పెళ్లిళ్ల సీజన్. దీంతో బంగారం ధర మరింత పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి.



# అబద్ధాల ప్రచారంలో ఆరితేరిన బీఆర్ఎస్

హైదరాబాద్,అక్టోబర్ 21: కేబినెట్ మంత్రులను దండుపాళ్యం బ్యాచ్ అంటారా అంటూ బిఆర్ఎస్ నేత హరీష్ రావుపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఫైర్ అయ్యారు. కేబినెట్లో జరగని విషయాలను జరిగాయని ప్రచారం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలపై దాదాపు 600 పైగా ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులపై గత ప్రభుత్వం క్రూరంగా ప్రవర్తించిందని విమర్శించారు. రైతుల చేతులకు బేడీలు వేసిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిదన్నారు. పదేండ్లు మేమే రాజులం తామే మంత్రులం అన్నట్టు వ్యవహరించారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దుయ్యబట్టారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఛాలెంజ్ విసిరారు. కేబినెట్‌పై బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని.. కేబినెట్ సమావేశంలో వ్యక్తిగత అంశాలు చర్చ చేయలేదని తాను ప్రమాణం చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. అలాగే ఈ వ్యవహారంపై మాజీ మంత్రికి సవాల్ విసిరారు మంత్రి. 'సిద్దిపేట వెంకటేశ్వర ఆలయంలో ప్రమాణం చేద్దామా? హరీష్ సెంటిమెంట్‌గా భావించే దేవుడిపై ప్రమాణం చేయగలడా? ఇద్దరం తడిబట్టలతో ప్రమాణం చేద్దామా? మా తల్లి తండ్రులపై ప్రమాణం చేసి నేను ప్రమాణం చేస్తాను. నేను ముఖ్యమంత్రి అనుమతి తీసుకొని వస్తాను. నువ్వు ఆరోపించిన విషయాలను నిజమని ప్రమాణం చేయగలవా? ఏ శనివారం వస్తారో హరీష్ రావు చెప్పాలని, ఛాలెంజ్‌ను హరీష్ స్వీకరించాలన్నారు. కొండా సురేఖ బిడ్డ.. మా అందరికీ బిడ్డ లాంటిదే' అంటూ మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. హరీష్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# వేడెక్కిన జూబ్లీహిల్స్ ప్రచారం

హైదరాబాద్,అక్టోబర్21: జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కింది. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ర్యాలీ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను విమర్శించారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. ఏయ్ బిడ్డా? జూబ్లిహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అంటూ ప్రారంభించిన ఆయన.. కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే అని ఆయన విమర్శించారు. ఈ రెండు పార్టీలు కలిసి ప్రజలను దోచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.. ఈ రెండు పార్టీల పాలనలో జూబ్లిహిల్స్ ప్రజలకు ఒరిగిందేమిటి? అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలపై దాడులు జరిగినా పోలీసులు పట్టించుకోవడం లేదని, అయితే హరీష్ రావు చెప్పగానే ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయన్నారు. అసదుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్‌కు మద్దతిస్తే, ఆయన తమ్ముడు బీఆర్ఎస్‌కు వత్తాసు పలుకుతున్నారని, బీజేపీని ఓడించడమే మజ్లిస్ పార్టీ ప్రధాన లక్ష్యమని సంజయ్ వ్యాఖ్యానించారు. జూబ్లిహిల్స్‌లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయడం లేదు? ఈ రెండు పార్టీలతో చేసుకున్న బేరసారాలే నిదర్శనం అని ఆయన అన్నారు. బీజేపీ గెలిస్తేనే కేంద్ర నిధులతో జూబ్లిహిల్స్ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. కిషన్ రెడ్డి మరిన్ని నిధులు తెచ్చి హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తారు. కానీ కాంగ్రెస్ గెలిస్తే బంజారాహిల్స్ పెద్దమ్మతల్లి స్థలాన్ని మజ్లిస్‌కు ధారాదత్తం చేసేలా ఒప్పందాలు కుదుర్చుకుంటారని సంజయ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌పై కోపంతో బీఆర్ఎస్‌కు ఓటేయడం అంటే రెండు పార్టీలకీ బలమిచ్చినట్లేనని అన్నారు. బీజేపీని గెలిపించండి? ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పండని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ చీఫ్ రామచందర్ రావు, గౌతమ్ రావు, పాయల్ శంకర్ తదితర నేతలు హాజరయ్యారు.

# బంగాళా ఖాతంలో అల్పపీడనం

సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. బుధవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఖమ్మం, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది.
గురువారం, శుక్రవారాల్లో నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని.. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో భారీ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
కురిసే ఛాన్స్ ఉందని వాతావరణశాఖ వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గడిచిన 24గంటల్లో రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, జనగాం, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాలతో పాటు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని టీజీడీపీఎస్ వివరించింది.

# రాజమండ్రిలో దారుణ ఘటన

## హాస్టల్‌లో ఉంటున్న బాలికను తీసుకెళ్లి అత్యాచరం

రాజమండ్రి,అక్టోబర్21: రాజమండ్రిలో దారుణం చోటుచేసుకుంది. మాయమాటలతో బయటకు తీసుకువెళ్లి పదో తరగతి హాస్టల్ విద్యార్థినిపై ఓ యువకుడు అత్యాచారం చేసిన ఘటన కలకలం రేపుతుంది. బాధితురాలు ఫిర్యాదు మేరకు రాజమండ్రి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫోక్సో కేసు నమోదైంది. నిందితుడు అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంకు చెందిన అజయ్‌గా పోలీసులు గుర్తించారు. రాజమండ్రి టూ టౌన్ సీఐ శివ గణెలిష్ ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజమండ్రిలోని ఓ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థిని సోమవారం సాయంత్రం అన్నయ్య వచ్చాడని, సబ్బులు తెచ్చుకోవాలని హాస్టల్ వార్డెన్‌కు చెప్పి బయటకు వెళ్ళింది. పరిచయం ఉన్న అజయ్ అనే యువకుడు మాయమాటలు చెప్పి గోదావరి గట్టుకు బైక్‌పై తీసుకువెళ్లాడు. అజయ్ వెంట బైక్‌పై మరో యువకుడు వచ్చాడు. ఆ బాలిక పట్ల అసభ్య ప్రవర్తిస్తూ, మాయమాటలతో అజయ్ రైల్వే స్టేషన్ రోడ్లో ఓ లాడ్జికు తీసుకువెళ్లాడు. రూమ్‌లో బాలికపై అజయ్ అత్యాచారం చేశాడు. ఆ తర్వాత ఆ అమ్మాయిని బైక్‌పై తీసుకువచ్చి దేవీచౌక్‌లో దింపివేశాడు.
విద్యార్థిని హాస్టల్ లోనికి వెళ్లిపోయింది. అమ్మాయి కంగారు పడటం సహా మెడ, పెదాల పైన గాట్లు ఉండేసరికి అనుమానం వచ్చి వార్డెన్ ప్రశ్నించింది. దాంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. బాలిక జరిగిన విషయం చెప్పడంతో కంగారుపడి వెంటనే వారి తల్లిదండ్రులకు హాస్టల్ వార్డెన్ సమాచారం ఇచ్చింది. ముందుగా బాలికని ఆసుపత్రికి తీసుకువెళ్లి.. ఆ తర్వాత వార్డెన్ సహా త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి బంధువులు పిర్యాదు చేశారు. అనుమానిత వ్యక్తి సెల్ నెంబర్ ఆధారంగా.. రావులపాలెంకు చెందిన అజయ్ గా పోలీసులు భావిస్తున్నారు. రాజమండ్రి పోలీసులు నిందితుడిపై ఫోక్సో, అత్యాచారం సెక్షన్లు కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుపతి గోశాలలో గోవుల మృతి

తిరుపతి,అక్టోబర్ 21:
వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి తిరుపతి ఎస్వీ వర్సిటీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. శ్రీ వెంకటేశ్వర గో సంరక్షణశాలలో గోవుల మృతిపై భూమన చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ విషయంలోనే ఈ నెల 23న ఉదయం 11 గంటలకు విచారణ హాజరుకావాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. శ్రీ వెంకటేశ్వర గోశాలలోని అధికారుల నిర్లక్ష్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే పదుల సంఖ్యలో గోవులు అకాల మరణం చెందాయంటూ ఇటీవల భూమన కరుణాకర్ రెడ్డి విమర్శలు చేశారు. వాటికి సరైన సంరక్షణ, వైద్యం అందించడంలో సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. అయితే, భూమన చేసిన ఈ ఆరోపణలు రాజకీయంగా సంచలనం సృష్టించాయి. మరోవైపు ఆయన చేసిన ఆరోపణలను పలువురు ఖండించారు. ఈ నేపథ్యంలోనే కొందరు భూమనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలోనే చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని, సాక్ష్యాలు చూపాలంటూ భూమనకు నోటీసులు జారీ చేశారు. మరి పోలీసుల విచారణకు భూమన హాజరవుతారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది.

# నఖ్వీపై చర్యలు తీసుకోనున్న బీసీసీఐ!!



ఆసియా కప్ ముగిసి చాలా కాలమైంది. ఇంత వరకు ట్రోఫీ మాత్రం భారత్‌కు రాలేదు. తన చేతుల మీదుగా తీసుకోలేదని మొండికేసిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ భారత్‌కు ట్రోఫీ ఇచ్చేందుకు అంగీకరించలేదు. తనతోపాటే తీసుకెళ్లిపోయారు. దీంతో ఈ వివాదం ఇంకా ముగిసిపోలేదు. భారత్ పలు రకాలుగా ఆయన్ని సంప్రదిస్తుంటే షరతులతో ఇచ్చేందుకు అంగీకరించారు. తన చేతుల మీదుగా తీసుకుంటేనే ఇస్తానని చెబుతున్నారు. దీంతో భారత్ మరిన్ని చర్యలు సిద్ధమవుతోంది. ట్రోఫీ వివాదంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో, బీసీసీఐ తదుపరి ఐసీసీ సమావేశంలో ఈ విషయంలో అంతర్జాతీయ బోర్డు జోక్యం చేసుకోవాలని కోరవచ్చు. బీసీసీఐ గత వారంలో ఒక లేఖను పంపిందని సమాచారం, అందులో ట్రోఫీని భారత జట్టుకు ఇవ్వాలని కోరారు, అయితే నఖ్వీ నుంచి ఎటువంటి సమాధానం రాలేదు. టీమ్ ఇండియాకు ట్రోఫీని ఇవ్వాలి లేదా త్వరలో జరగనున్న ఐసీసీ సమావేశంలో ఈ సమస్యను లేవనెత్తుతామని బీసీసీఐ స్పష్టం చేసింది. ఏషియా కప్ ట్రోఫీ ప్రస్తుతం దుబాయ్‌లో ఉంది, అక్కడ అది ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ కార్యాలయంలో ఏసీసీ ఉంచారు. ఒక మీడియా నివేదికలో, బీసీసీఐకార్యదర్శి దేవ్జిత్ సైకియా మాట్లాడుతూ, భారత బోర్డు చట్టపరంగా ఒక్కో అడుగు వేస్తోందని చెప్పారు. ఏషియా కప్ ఫైనల్‌లో భారత జట్టు పాకిస్తాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించిన తర్వాత మొహ్సిన్ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోడానికి నిరాకరించడంతో ఈ వివాదం ప్రారంభమైంది. కొంత సమయం తరువాత, మొహ్సిన్ నఖ్వీ ట్రోఫీని తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. కొన్ని వారాల క్రితం సెప్టెంబర్ 30న ఏసీసీ సమావేశం జరిగింది, ఆ సమావేశంలో రాజీవ్ శుక్లా భారతదేశానికి ప్రతినిధిగా ఉన్నారు, అతను ప్రస్తుతం బీసీసీఐ ఉపాధ్యక్షుడు కూడా. ఆ సమావేశంలో రాజీవ్ శుక్లా మాట్లాడుతూ ట్రోఫీ ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ ఆస్తి అని, కాబట్టి నఖ్వీ వ్యక్తిగతంగా ట్రోఫీని మైదానం నుంచి తీసుకెళ్లే హక్కు లేదని అన్నారు. బోర్డు సభ్యుల ముందు క్షమాపణ చెప్పిన తర్వాత కూడా, అతను టీమ్ ఇండియాకు ట్రోఫీని ఇవ్వడానికి నిరాకరించాడు. టీమ్ ఇండియా ట్రోఫీని తీసుకెళ్లాలనుకుంటే, వారు నేరుగా దుబాయ్‌లోని కార్యాలయానికి వచ్చి అతని చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోవాలని ఆయన షరతులు పెడుతున్నారు. వీటికి టీమిండియా, బీసీసీఐ అంగీకరించడం లేదు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ అమాయకులైన ప్రజలను పొట్టన పెట్టుకుంటుందని, జమ్ముకశ్మీర్‌లో జరిగిన దాడులు ఉదాహరణగా చూపిస్తూ ఆసియా కప్‌లో పాకిస్తాన్ క్రికెటర్లతో మాట, చేతులు కలపడానికి నిరాకరించింది. అంతేకాకుండా ఆ దేశానికి చెందిన నఖ్వీ చేతుల మీదుగా కూడా ట్రోఫీ అందుకోలేదు. దీన్ని మనసులో పెట్టుకొనే నఖ్వీ తనకు నచ్చినట్టు చేస్తున్నారు. ట్రోఫీని భారత్‌కు ఇవ్వకుండా అడ్డం పడుతున్నారు.

# రోహిత్, కోహ్లీలతో నా రిలేషన్ మారలేదు

## వన్డే కెప్టెన్‌గా ఎంపికైన శుభ్‌మన్ గిల్



రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో తనకున్న రిలేషన్ గురించి వన్డే కెప్టెన్‌గా ఎంపికైన శుభ్‌మన్ గిల్ స్పందించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో తన రిలేషన్ గతంలోలాగే ఉందని, తనకు ఏ అవసరం వచ్చినా ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లను సంప్రదించడానికి వెనుకాడనని గిల్ తెలిపాడు. సోషల్ మీడియాలో ఇటీవల వస్తున్న కథనాలపై ఈ విధంగా స్పందించాడు. భారత వన్డే జట్టుకు కెప్టెన్‌గా ఎంతో విజయవంతమైన రోహిత్ శర్మ స్థానాన్ని గిల్ భర్తీ చేశాడు. అప్పటి నుంచి ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు రోహిత్, కోహ్లీల భవిష్యత్తుపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆదివారం పెర్త్ వేదికగా ప్రారంభం కానున్న ఆస్ట్రేలియాతో మూడు మ్యాచ్‌ల సిరీస్ భారత వన్డే కెప్టెన్‌గా గిల్ తొలి సిరీస్.స్వాన్ నది ఒడ్డున మ్యాచ్‌కు ముందు మీడియా సమావేశానికి హాజరుకావడం చాలా అసాధారణం. “బయట ఒక విషయం నడుస్తోంది, కానీ రోహిత్‌తో నాకున్న రిలేషన్‌లో ఏమీ మారలేదు. నేను ఏదైనా అడగాలనుకుంటే, సలహా కోరాలని భావిస్తే కచ్చితంగా రోహిత్ ను సంప్రదిస్తాను. పిచ్ స్వభావం గురించి సలహా కావాలన్నా, మ్యాచ్ గురించి అయినా రోహిత్ సహాయం చేస్తాడు” అని సిరీస్ ప్రారంభానికి ముందు గిల్ అన్నాడు. “నాకు విరాట్ భాయ్, రోహిత్ భాయ్‌లతో మంచి అనుబంధం ఉంది. నేను వెళ్లి ఈ పరిస్థితుల్లో కెప్టెన్ అయితే మీరేం చేస్తారు, ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని నిర్మొహమాటంగా అడుగుతాను. సలహాలు ఇవ్వడానికి వారిద్దరూ ఎప్పుడూ వెనుకాడరు. 25 ఏళ్ల కెప్టెన్‌ను. నామీద పెద్ద బాధ్యత ఉంది. ఇద్దరు మాజీ కెప్టెన్ల నుండి చాలా మద్దతు అవసరం. టీమ్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలి, ఏ రకంగా నిర్ణయాలు తీసుకుని జట్టును ముందుకు తీసుకెళ్లాలనే దానిపై విరాట్ భాయ్, రోహిత్ భాయ్‌లతో నేను చాలాసార్లు మాట్లాడాను. వారి అనుభవాలు మాకు సహాయపడతాయి’ అని గిల్ పేర్కొన్నాడు. “మహీ భాయ్ (ఎంఎస్ ధోని), విరాట్, రోహిత్ అందించిన వారసత్వం, ఎన్నో అనుభవాల నుంచి నేర్చుకున్న విషయాలు చాలా ఉన్నాయి. వారి అనుభవం, నైపుణ్యం చాలా గొప్పది. వారి ఆట చూస్తూ పెరిగాను. వారిని నేను ఆరాధించేవాడిని, అది నన్ను ప్రేరేపిస్తుంది. అలాంటి దిగ్గజాలు నా సారథ్యంలో ఆడటం గొప్ప గౌరవంగా భావిస్తాను. జట్టుకు ఏ విధంగా మెస్సేజ్ ఇవ్వాలి. ఆటగాళ్లలో ఎలా కమ్యూనికేషన్ జరపాలి అనే విషయంపై రోహిత్, కోహ్లీలను అడిగి తెలుసుకున్నాను. వారితో కలిసి ఆడినప్పుడు కొన్ని విషయాలు నేర్చుకున్నాను. ఆస్ట్రేలియాతో సిరీస్ లో వారు ప్రత్యేకంగా నిలుస్తారు. రోహిత్, కోహ్లీలు దాదాపు 20 సంవత్సరాలుగా భారత క్రికెట్‌కు సేవలందించారు. వారి అనుభవాన్ని రిపీట్ చేయలేం. కానీ వ్యక్తిగతంగా, తనపై ఎంత ఎక్కువ బాధ్యత ఉంటే, అంత బాగా ఆడతానని నమ్ముతాను. కెప్టెన్సీ అనే అదనపు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తాను.నేను ఒత్తిడిలో రాణిస్తాను, నా అత్యుత్తమ ఆట బయటకు వస్తుంది. బ్యాటింగ్ చేసినప్పుడు బ్యాటర్‌గా ఆలోచిస్తాను, ఆపై బెస్ట్ నిర్ణయం నిర్ణయాలు తీసుకుంటాను. ఒక బ్యాటర్‌గా, నేను కెప్టెన్‌లా ఆలోచించడానికి మాత్రం ప్రయత్నించను. అలా చేస్తే ఒత్తిడి పెరుగుతుంది. దాంతో స్వేచ్ఛగా ఆడలేం. మన అత్యుత్తమ ఆట ప్రదర్శించలేమని” ఆసీస్ తో వన్డే సిరీస్‌కు ముందు మీడియాతో మాట్లాడుతూ భారత వన్డే కెప్టెన్ గిల్ కీలక విషయాలు వెల్లడించాడు.

# కుల్‌దీప్‌ను ఆడించకపోవడం నిరుత్సాహకరం



## మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్

ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా పెర్త్? వేదికగా జరిగిన మొదటి వన్డే మ్యాచ్?లో కుల్?దీప్? యాదవ్?ను ఆడించి ఉండాల్సిందని మాజీ క్రికెటర్ మహ్మద్? కైఫ్ అభిప్రాయపడ్డారు. అయితే, ఈ మ్యాచ్?లో టీమ్?ఇండియా ఏడు వికేట్ల తేడాతో ఓడిపోయింది. అసలు భారత్? తుది జట్టులో కుల్?దీప్?కు స్థానం కల్పించకపోవడంపై టీమ్?ఇండియా కెప్టెన్ శుభ్?మన్? గిల్?ను తన యూట్యూబ్? ఛానల్? వేదికగా ప్రశ్నించారు. “ఇది బౌలర్లతో పాటు గిల్?కు కూడా పరీక్ష. మొదటి వన్డే మ్యాచ్? తుది జట్టులో కుల్?దీప్? యాదవ్?కు స్థానం కల్పించలేదు. మీరు అన్ని విభాగాల్లో కవర్ చేశారు. కానీ వికెట్ టేకింగ్ బౌలర్?ను మాత్రం జట్టులోకి తీసుకోలేదు. కుల్‌దీప్‌ను ఆడించకపోవడం నిరుత్సాహకరం. ఆస్ట్రేలియా బౌలర్ మాథ్యూ కునెమన్ రెండు వికెట్లు తీశాడు. మీరు క్వాంటిటీ కోసం క్వాలిటీ విషయంలో రాజీ పడ్డారు. ప్రస్తుతం జట్టులో చాలా మంది పార్ట్‌టైమ్ బౌలర్లు ఉన్నారు. నితీశ్ కుమార్ రెడ్డి పూర్తి స్థాయి బౌలర్ కాదు. అలాంటి పిచ్‌పై వాషింగ్టన్ సుందర్ కూడా పూర్తి స్థాయి బౌలర్‌గా చెప్పలేం. హర్షిత్ రాణా తన బౌలింగ్‌తో నిరాశ పరిచాడు. బౌలర్లు మ్యాచ్‌ను గెలిపించే బాధ్యత తీసుకోవాలి. స్కోరు తక్కువే అయినా గెలవాలనే ఆత్మవిశ్వాసం ఉండాలి. కేవలం బుమ్రా, షమీ ఉన్నప్పుడే గెలుస్తారా?’ అని కైఫ్ ప్రశ్నించారు. మొదటి వన్డేలో తొలుత బ్యాటింగ్? చేసిన టీమ్ఇండియా ? నిర్ణీత 26 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 136 పరుగులు మాత్రమే చేయగలిగింది. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 131 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా జట్టను టీమ్ఇండియా నిలువరించలేకపోయింది. దీంతో రెండో వన్డే తుది జట్టులో పలు మార్పు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మొదటి మ్యాచ్‌లో అవకాశం దక్కని కుల్‌దీప్ యాదవ్‌ను రెండో వన్డేలో కచ్చితంగా ఆడించే ఛాన్స్ ఉంది. అతడు ఎవరి స్థానంలో తుదిజట్టులోకి వస్తాడనే ఆసక్తి నెలకొంది. వాషింగ్టన్ సుందర్‌పై వేటు వేసే అవకాశముంది. నితీశ్ కుమార్ రెడ్డిని తప్పించి కుల్‌దీప్‌ను జట్టులోకి తీసుకున్నా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. మొదటి వన్డేలో ఇటు బాల్‌తోనూ, అటు బ్యాట్‌తోనూ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయని హర్షిత్ రాణా స్థానం ప్రమాదంలో పడే అవకాశం ఉంది. రెండో మ్యాచ్ కోసం అతడి స్థానంలో ప్రసిద్ధ్‌కృష్ణను ఆడించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురేల్ టీమ్ఇండియా వన్డే స్క్వాడ్‌లో ఉన్నా వారికి తుది జట్టులో అవకాశం దక్కే పరిస్థితి కనిపించడం లేదు. ఎవరైనా గాయపడితే వీరు ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆడే ఛాన్స్ ఉంది. అలాగే మొదటి జట్టులో పేలవ ప్రదర్శన ఇచ్చిన రోహిత్, కోహ్లీ రెండో వన్డేలోనూ కొనసాగనున్నారు. తాజాగా ముగిసిన ఆసియా కప్ 2025లో కుల్‌దీప్ యాదవ్ అద్భుతంగా రాణించాడు. ఆ టోర్నీలో 17 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. తాజాగా వెస్టిండీస్‌తో జరిగిన రెండు టెస్ట్‌ల సిరీస్‌లో కూడా 12 వికెట్లతో అత్యధిక వికెట్ల తీశాడు. అలాగే కుల్‌దీప్ యాదవ్‌కు వన్డేల్లో ఆస్ట్రేలియా మీద మంచి రికార్డు ఉంది. అతడు ఇప్పటి వరకు 23 మ్యాచుల్లో 31 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.

# ఘనంగా దీపావళి జరుపుకున్న భారత క్రికెటర్లు

దేశవ్యాప్తంగా దీపావళి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. భారత క్రికెటర్లు సైతం ఈ దీపావళిని ప్రత్యేకంగా జరుపుకున్నారు. దీపావళి సందర్భంగా క్రికెట్ దిగ్గజాలు తమ అభిమానులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఐసీసీ ఛైర్మన్ జై షా సహా పలువురు ప్రముఖ క్రికెటర్లు ఉన్నారు. అదే సమయంలో ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న విరాట్ కోహ్లీ దీపావళి సందర్భంగా ప్రత్యేక మెస్సేజ్ ఇచ్చారు. భారత వన్డే జట్టు వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్, “అందరికీ దీపావళి శుభాకాంక్షలు! అని ఎక్స్ లో పోస్ట్ చేశాడు. మీ జీవితం వెలుగులు, ప్రేమ, అమిత ఆనందంతో నిండి ఉండాలి” అని రాసుకొచ్చాడు..భారత జట్టు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ “వెలుగు, ఆనందం ఉంటే చాలా సానుకూలత. మీ అందరికీ దీపావళి శుభాకాంక్షలు!” అని శుభాకాంక్షలు తెలిపాడు. భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటిలోనూ వెలుగు ప్రకాశింపజేయాలి, ప్రతి హృదయంలో శాంతి, ఆనందం నివసిస్తుంది అని పోస్ట్ చేశారు. భారత మాజీ క్రికెటర్ వివిఎస్ లక్ష్మణ్ ఇలా పోస్ట్ చేశారు. దీపావళి దివ్య కాంతి మీ జీవితాలను శాంతి, శ్రేయస్సు, ఆనందంతో ప్రకాశింపజేస్తుంది. మీ అందరికీ ప్రకాశవంతమైన, అందమైన దీపావళి శుభాకాంక్షలు అని లక్ష్మణ్ విషెస్ తెలిపారు.

# టీమ్ఇండియాకు చివరి ఛాన్స్



ఉమెన్స్ వన్డే వరల్డ్‌కప్‌లో ఉత్కంఠ భరిత వాతావరణం నెలకొంది. ఇప్పటికే మూడు జట్లు సెమీస్ బర్త్ ఖాయం చేసుకున్నాయి. ఇక మిగిలిన ఒక స్థానం కోసం ఐదు జట్ల మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. ఈ క్రమంలో వరుసగా మూడు పరాజయాలు ఎదుర్కొన్న టీమ్?ఇండియా మహిళల జట్టు తన సెమీస్ అవకాశాలను క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టుకుంది. టీమ్ఇండియా ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచ్‌ల్లో 2 గెలిచి, 4 పాయింట్లతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఇక ముందున్న రెండు మ్యాచ్‌లు భారత్‌కు అత్యంత కీలకం. అక్టోబర్ 23న న్యూజిలాండ్‌తో, అక్టోబర్ 26న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. సెమీఫైనల్ ఆశలను నిలబెట్టుకోవాలంటే ఈ రెండు మ్యాచ్‌ల్లో తప్పక గెలవాల్సిందే! ఒక మ్యాచ్ గెలిచి, మరోదాంట్లో ఓడినా టీమ్ఇండియాకు ఇంకా అవకాశం ఉంది! కానీ అది పూర్తిగా రేసులో ఉన్న ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. ఆ జట్ల కంటే మెరుగైన నెట్ రన్‌రేట్ సాధిస్తేనే భారత్ సెమీస్ బరిలో నిలుస్తుంది. అయితే, రెండు మ్యాచ్‌ల్లోనూ ఓటమి చవిచూస్తే సెమీస్ కల దాదాపు చెదిరినట్టే!ఇక టీమ్ఇండియాకు ఒక్క సానుకూల అంశం ఏంటంటే రన్‌రేట్ పాజిటివ్‌గా ఉండటం. న్యూజిలాండ్ ఇప్పటివరకు ఒకే మ్యాచ్‌లో విజయం సాధించినా, మరో రెండు మ్యాచ్‌ల ఫలితాలు తేలకపోవడంతో వారి ఖాతాలో నాలుగు పాయింట్లు చేరాయి. అయితే కివీస్ తమ తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో గెలిస్తే మాత్రం భారత్‌ను వెనక్కి నెట్టి సెమీస్ రేసులో ముందంజలోకి వచ్చేయొచ్చు! సోమవారం బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక విజయం సాధించింది. ఈ విజయం త శ్రీలంక ఖాతాలో 4 పాయింట్లు చేరాయి. చివరి మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై గెలిస్తే, శ్రీలంక కూడా సెమీస్ రేసులోకి చేరే అవకాశం ఉంది. పాయింట్ల పట్టికలో చివరి స్థానాల్లో ఉన్న బంగ్లాదేశ్, పాకిస్థాన్ జట్లు సెమీస్ రేస్ నుంచి దాదాపు వెలుపలే ఉన్నాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా మాత్రం నాలుగేసి మ్యాచ్‌ల్లో విజయం సాధించి సెమీస్‌కు సులభంగా అడుగుపెట్టేశాయి. టీమ్ఇండియా మహిళా క్రికెట్ జట్టు వరుస మ్యాచ్‌ల్లో ఓటమి గ్యాప్‌లో ఉంది. కానీ, ఆ తప్పుల నుంచి సరైన పాఠం నేర్చుకోవడం లేదు. చివరివరకు పోరాటంలో తడబడుతూ, చేతిలో ఉన్న విజయాలను ప్రత్యర్థులకు ఇచ్చేస్తోంది. గత మూడు మ్యాచ్‌ల్లో కూడా ఇదే దృశ్యం. వన్డే ప్రపంచకప్ కీలక దశ చేరుకోవడం దగ్గరగా ఉన్న సమయంలో, హర్మన్‌ప్రీత్ సేన తక్షణమే వ్యూహాలను మార్చాలి. చివరి వార్షికం వరకు గట్టిగా పోరాటం చేస్తేనే జట్టు విజయాల మార్గంలో అడుగులు వేస్తుంది.

# 20 బంతుల్లోనే వృద్ధిమాన్ సాహా సెంచరీ

టీ20 క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు సాహిల్ చౌహాన్ అనే ఆటగాడి పేరిట ఉంది. సైప్రస్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో ఎస్టోనియా తరఫున ఆడిన సాహిల్ కేవలం 27 బంతుల్లోనే సెంచరీ చేసి ప్రపంచ రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇదే అత్యంత వేగవంతమైన సెంచరీ. అయితే, ఓ టీమిండియా మాజీ ఆటగాడు కేవలం 20 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసిన సంగతి చాలామంది తెలియదు. ఇది అంతర్జాతీయ క్రికెట్‌లో జరగలేదు. ఇది ప్రతిష్టాత్మక క్లబ్ మ్యాచ్‌లో జరిగింది. ఇంతటి విస్ఫోటక సెంచరీ సాధించిన బ్యాట్స్‌మెన్ మరెవరో కాదు వృద్ధిమాన్ సాహా. 2018లో క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ నిర్వహించిన %%20 టోర్నమెంట్‌లో వృద్ధిమాన్ సాహా కేవలం 20 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో బెంగాల్ నాగ్‌పూర్ రైల్వేస్, మోహన్ బగన్ క్రికెట్ క్లబ్ జట్లు తలబడ్డాయి. మోహన్ బగన్ క్రికెట్ క్లబ్ తరఫున ఓపెనర్‌గా బరిలోకి దిగిన వృద్ధిమాన్ సాహా అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచాడు. అంతేకాదు ఒకే ఓవర్‌లో 6 సిక్సర్లు కొట్టి కేవలం 20 బంతుల్లోనే తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. తొలి బంతి నుంచే అద్భుతమైన బ్యాటింగ్ కనబరిచిన వృద్ధిమాన్ సాహా.. ఈ మ్యాచ్‌లో 14 సిక్సర్లు, 4 ఫోర్లు బాదాడు. దీని ద్వారా అతను 20 బంతుల్లో 102 పరుగులు సాధించాడు. వృద్ధిమాన్ సాహా చేసిన ఈ అద్భుతమైన సెంచరీ సహాయంతో, మోహన్ బగన్ క్రికెట్ క్లబ్ జట్టు బెంగాల్ నాగ్‌పూర్ రైల్వేస్ నిర్దేశించిన 152 పరుగుల లక్ష్యాన్ని కేవలం 7 ఓవర్లలోనే ఛేదించి 10 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని సాధించింది. 7 సంవత్సరాల క్రితం వృద్ధిమాన్ సాహా చేసిన ఈ పేలుడు సెంచరీ దేశీయ గడ్డపై ఇప్పటివరకు సాధించిన వేగవంతమైన సెంచరీగా రికార్డుల్లోకి ఎక్కింది. సాహా కెరీర్ విషయానికొస్తే.. 2010లో టీమ్ ఇండియా తరఫున అరంగేట్రం చేసిన వృద్ధిమాన్ సాహా 40 టెస్ట్ మ్యాచ్‌ల్లో ఆడాడు. ఈ సమయంలో అతడు 56 ఇన్నింగ్స్‌లు ఆడి 3 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలతో మొత్తం 1353 పరుగులు సాధించాడు. అదేవిధంగా, భారత్ తరఫున 9 వన్డేలలోనూ వికెట్ కీపర్‌గా ఆడిన సాహా కేవలం 41 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అందువల్ల, 2014 తర్వాత అతనికి భారత వన్డే జట్టులో అవకాశం రాలేదు. ఈ సంవత్సరం ప్రారంభంలో అన్ని రకాల ఫార్మాట్లకు వీడ్కోలు పలికాడు వృద్ధిమాన్ సాహా. ఇప్పుడు బెంగాల్ అండర్-23 జట్టు కోచ్‌గా కొత్త ఇన్నింగ్స్‌ను స్టార్ట్ చేశాడు.

# బ్రాడ్ ఎవాన్స్ టెస్ట్ క్రికెట్‌లో కొత్త రికార్డు

జింబాబ్వే ఆల్ రౌండర్ బ్రాడ్ ఎవాన్స్ టెస్ట్ క్రికెట్‌లో కొత్త రికార్డు సృష్టించాడు. కేవలం 9.3 ఓవర్లలోనే 5 వికెట్లు పడగొట్టాడు. జింబాబ్వే టాస్ గెలిచి ఆఫ్ఘనిస్తాన్‌పై బౌలింగ్ ఎంచుకుంది. దీని ప్రకారం, మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ జట్టు మంచి ఆరంభాన్ని ఇచ్చింది. కానీ 77 పరుగుల వద్ద 2వ వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత ఆఫ్ఘన్ బ్యాట్స్‌మెన్స్ పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఫలితంగా, ఆఫ్ఘనిస్తాన్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 127 పరుగులకు ఆలౌట్ అయింది.ఆఫ్ఘనిస్తాన్ జట్టు తక్కువ స్కోరు సాధించడానికి ప్రధాన కారణం బ్రాడ్ ఎవాన్స్. ఈ మ్యాచ్‌లో ఇవాన్స్ 57 బంతులు వేసి కేవలం 22 పరుగులకు 5 వికెట్లు పడగొట్టాడు. దీంతో పాటు, జింబాబ్వే తరఫున ఒక టెస్ట్ మ్యాచ్‌లో అత్యల్పంగా 5 వికెట్లు తీసిన రికార్డును కూడా అతను సృష్టించాడు. గతంలో ఈ రికార్డు జింబాబ్వే మాజీ కెప్టెన్ హీత్ స్ట్రీక్ పేరిట ఉండేది. 2001లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో స్ట్రీక్ 27 పరుగులకు 5 వికెట్లు పడగొట్టాడు. దీనితో, జింబాబ్వే తరఫున ఒక టెస్ట్‌లో అతి తక్కువ పరుగులకు ఐదు వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. 24 సంవత్సరాల క్రితం నెలకొల్పిన రికార్డును బ్రాడ్ ఎవాన్స్ ఇప్పుడు బద్దలు కొట్టాడు. ఆఫ్ఘనిస్తాన్‌పై కేవలం 22 పరుగులకు 5 వికెట్లు పడగొట్టి అతను కొత్త చరిత్ర సృష్టించాడు. దీనితో, జింబాబ్వే తరఫున అతి తక్కువ పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీసిన బౌలర్‌గా బ్రాడ్ ఎవాన్స్ నిలిచాడు.

# అడిలైడ్ లో కోహ్లీ రాణించేనా?




పునరాగమనంలో డకౌట్‌తో తీవ్రంగా నిరాశపర్చిన విరాట్ కోహ్లీ.. మరో కీలక పోరుకు సిద్దమయ్యాడు. అచ్చొచ్చిన మైదానంలో ప్రత్యర్థికి చుక్కలు చూపించేందుకు రెడీ అవుతున్నాడు. నాలుగున్నర నెలల సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన కోహ్లీ.. పెర్త్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్ డకౌటయ్యాడు. దాంతో ఈ మ్యాచ్‌లో టీమిండియా డక్ వర్త్ లూయిస్ పద్దతిన 7 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. అడిలైడ్ వేదికగా గురువారం రెండో వన్డే జరగనుంది. ఈ సిరీస్‌లో నిలవాలంటే టీమిండియా ఈ మ్యాచ్ గెలవాలి. లేదంటే మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కోల్పోతుంది. అడిలైడ్ వన్డే గెలవాలంటే కోహ్లీతో పాటు రోహిత్ శర్మ రాణించాలి. అయితే అడిలైడ్‌లో కోహ్లీ రికార్డ్స్ బాగున్నాయి. అడిలైడ్ వేదికగా మూడు ఫార్మాట్లలో కలిపి 15 ఇన్నింగ్స్‌లు ఆడిన కోహ్లీ.. 65 సగటుతో 975 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలతో పాటు 4 శతకాలు ఉన్నాయి.ఇక్కడ ఇప్పటి వరకు 4 వన్డేలు ఆడిన కోహ్లీ 61 సగటుతో 244 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. దాంతో కోహ్లీ నుంచి మరో సెంచరీ వస్తుందని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. అడిలైడ్ వేదికగా అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా కూడా కోహ్లీ కొనసాగుతున్నాడు. 975 పరుగులతో అతను టాప్ స్కోరర్‌గా నిలవగా.. సర్ డాన్ బ్రాడ్‌మన్ (970), స్టీవ్ స్మిత్(934), గ్రెగ్ చాపెల్(747), షేన్ వాట్సన్(729), ఆడమ్ గిల్‌క్రిస్ట్ (687) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. ఈ జాబితాలో బ్రాడ్‌మన్ మినహా మిగతా బ్యాటర్లంతా కోహ్లీ కంటే ఎక్కువ ఇన్నింగ్స్ ఆడారు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25లో భాగంగా అడిలైడ్ వేదికగా చివరిసారిగా ఆడిన కోహ్లీ.. ఈ డే/నైట్ టెస్ట్‌లో తీవ్రంగా నిరాశపర్చాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో 7, 11 పరుగులు మాత్రమే చేశాడు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్న కోహ్లీ, రోహిత్‌లకు ఈ మ్యాచ్ అగ్ని పరీక్షగా మారింది. ఈ మ్యాచ్‌లో రాణిస్తేనే వారిపై ఒత్తిడి తగ్గనుంది. లేదంటే విమర్శలు రెట్టింపు అవుతాయి.

# మడాక్ ఫిల్మ్స్ థామా

## రొటీన్‌కు భిన్నంగా సాగిన మూవీ

'స్త్రీ', 'భేడియా', 'ముంజ్యా', 'స్త్రీ 2' లాంటి విజయవంతమైన చిత్రాలతో తనకంటూ ఓ ప్రత్యేక హారర్ యూనివర్స్‌ను సృష్టించుకుంది ప్రముఖ నిర్మాణ సంస్థ మాడాక్ ఫిల్మ్స్. ఇప్పుడీ హారర్ యూనివర్స్‌లోకి రష్మిక – ఆయుష్మాన్ ఖురానాలను తీసుకొచ్చి 'థామా సినిమాను తీర్చిదిద్దింది. అలోక్ గోయల్ (ఆయుష్మాన్ ఖురానా) ఓ జర్నలిస్ట్. ఒకరోజు మిత్రులతో కలిసి ఓ పర్వత ప్రాంతానికి న్యూస్ కవరేజ్‌కి వెళ్తాడు. అక్కడ అతనిపై ఓ ఎలుగుబంటి దాడి చేయగా.. తడ్కా (రష్మిక) తనని కాపాడుతుంది. ఆమె బేతాళ జాతికి చెందిన యువతి. మనుషుల రక్తాన్ని తాగే అలవాటున్న వాళ్లకు.. ఎన్నో అతీత శక్తులుంటాయి. ఈ జాతికి నాయకుడు థామాగా పిలిచే యక్షాసన్ (నవాజుద్దీన్ సిద్ధిఖీ). అతను చేసిన ఓ తప్పు కారణంగా బేతాళ జాతి అతడిని ఎన్నో దశాబ్దాలుగా ఓ గుహలో బందీగా ఉంచుతుంది. అలాంటి బేతాళ సామ్రాజ్యంలోకి అలోక్ వచ్చాడని తెలిసి.. ఆ జాతి వాళ్లు అతడిని శిక్షించే ప్రయత్నం చేయగా.. తడ్కా తప్పిస్తుంది. ఈ క్రమంలోనే అతనిపై ప్రేమతో తన జాతిని విడిచి జనజీవనంలోకి వస్తుంది. మరి ఆ తర్వాత వీళ్ల ప్రేమ ప్రయాణం ఎన్ని మలుపులు సాగింది? అలోక్‌కు తడ్కా ఓ బేతాళిని అని ఎప్పుడు తెలిసింది? ఆమె బేతాళ జాతి పుట్టుక వెనకున్న కారణమేంటి? ఏ తప్పు చేయడం వల్ల యక్షాసన్ దశాబ్దాలుగా గుహలో బందీగా ఉండాల్సి వచ్చింది? తను బయటకి వచ్చాక ఏం జరిగింది? ఈ కథకు 'భేడియా', 'ముంజ్యా', 'స్త్రీ 2' చిత్రాలతో ఉన్న లింకేంటి? అన్నది మిగిలిన కథ. మన జానపదాల్లో ఎన్నో బేతాళ కథలున్నాయి. కాకపోతే ఆ జాతి నేపథ్యమేంటి? అదెలా ఆవిర్భవించింది? అన్నది ఎవరికీ పెద్దగా తెలిసి ఉండకపోవచ్చు. ఈ పాయింట్‌ను ఆధారం చేసుకునే ఓ ఫిక్షనల్ హారర్ ఫాంటసీ కథను సిద్ధం చేసుకుంది ఈ చిత్ర బృందం. అయితే ఇది హారర్ జానర్‌లో సాగే చిత్రమైనా దీంట్లో భయం కన్నా ప్రేమకే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు. ఆద్యంతం ఓ విభిన్నమైన ప్రేమకథను చూస్తున్న అనుభూతినే పంచుతుంది. దేశంపై దండెత్తడానికి వచ్చిన అలెగ్జాండర్‌ను బేతాళ నాయకుడు యక్షాసన్ అంతమొందించే హారర్ సీక్వెన్స్‌తో సినిమాని ఆరంభించిన తీరు ఆసక్తికరంగా ఉంటుంది. ఆ వెంటనే హీరో పరిచయ సన్నివేశాలతో కథను వర్తమానంలోకి తీసుకొచ్చాడు దర్శకుడు. ఎలుగుబంటి దాడి నుంచి హీరోను కాపాడే ఎపిసోడ్‌తో రష్మిక పాత్రని కథలోకి తీసుకొచ్చిన తీరు.. ఆ తర్వాత వాళ్లిద్దరికీ మధ్య చిగురించే ప్రేమకథ రొటీన్ రొమాంటిక్ లవ్‌ట్రాక్‌లాగే అనిపిస్తాయి. హీరోని బేతాళ జాతి బందీ చేయడం.. వాళ్లు అతన్ని యక్షాసన్‌కు ఆహారంలా




గుహలోకి పంపడం.. అక్కడ తనకెదురయ్యే అనుభవాలు ఉత్సుకతరేకెత్తిస్తాయి. నాయకా నాయికలిద్దరూ అక్కడి నుంచి తప్పించుకుని జనజీవనంలోకి వచ్చినప్పటి నుంచి కథలో నవ్వులు మొదలవుతాయి. ముఖ్యంగా తడ్కా బేతాళిని అని.. రక్తం తాగుతుందని తెలిశాక.. ఆ విషయం ఇంట్లో వాళ్లకు తెలియకుండా దాచి పెట్టేందుకు హీరో పడే తిప్పలు ఫన్నీగా ఉంటాయి. ఇక రౌడీలకు బుద్ధి చెప్పే క్రమంలో బేతాళినిగా రష్మిక విజృంభించే తీరు.. ఈ క్రమంలో వచ్చే విరామ సన్నివేశాలు ద్వితీయార్ధంపై ఆసక్తిరేకెత్తించేలా చేస్తాయి. ఓవైపు హీరో కూడా బేతాళుడిగా మారడం.. మరోవైపు అతన్ని పట్టుకునేందుకు
బేతాళ జాతి వ్యక్తులు రంగంలోకి దిగడం.. మరోవైపు రష్మిక చేసిన ఓ తప్పు వల్ల గుహలో బందీగా ఉన్న యక్షాసన్ బయటకు రావడం కథలో సంఘర్షణని రెట్టింపు చేస్తాయి. ఇక ఈ కథలోకి భేడియాగా వరుణ్ పాత్రను తీసుకొచ్చిన తీరు.. ఆ పాత్రకు హీరోకి మధ్య ముడిపెట్టిన వైరం థ్రిల్ పెంచేలా ఉంటాయి. ఈక్రమంలోనే తను దేవీ అనుగ్రహంతో థామాగా మారడం కాస్త సినిమాటిక్‌గా ఉంటాయి. మొత్తంగా కథ గమ్మత్తుగా మొదలై గమ్మత్తుగా ముగియడం విశేషం. రష్మక, ఆయుష్మాన్ ఖురానాలు పోటీపడి నటించారు.

# రాజ్ నిడుమోరుతో సమంత దీపావళి





నటి సమంత, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. ఆ వార్తలకు మరింత ప్రాధాన్యం చేకూర్చేలా తాజాగా రాజ్‌తో కలిసి సమంత దీపావళిని సెలబ్రేట్ చేసుకున్నారు. రాజ్ నిడిమోరు కుటుంబంతో కలిసి ఆమె దిగిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. బాణసంచా కాలుస్తోన్న ఫొటోలను షేర్ చేసిన సామ్.. 'నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది' అని క్యాప్షన్ పెట్టారు. తరచూ వీరిద్దరూ కలిసి కనిపిస్తుండడంతో ఆ ఫొటోలు నెటిజన్‌లను ఆకర్షిస్తున్నాయి.
రాజ్–డీకే సంయుక్తంగా తెరకెక్కించిన 'ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2', 'సిటడెల్: హనీ బన్నీ'లో సమంత నటించారు. ఆ సమయంలోనే రాజ్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ.. అధికారికంగా ఎక్కడా స్పందించలేదు. ఇక సినిమాల విషయానికొస్తే.. ఎన్నో రోజులుగా ఆమె అభిమానులు ఎదురుచూస్తోన్న 'మా ఇంటి బంగారం' త్వరలోనే ప్రారంభం కానుంది. దీనికి నందినిరెడ్డి దర్శకత్వం వహించనున్నారని సమాచారం. దీనితో పాటు 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' ప్రాజెక్టులో సమంత ప్రస్తుతం నటిస్తున్నారు.

# సుజీత్ -దానయ్యల మధ్య విభేదాలు

## పోస్ట్‌తో ఫుల్‌స్టాప్ పెట్టిన సుజీత్



బాక్సాఫీసు వద్ద సందడి చేసిన 'ఓజీ' సినిమా ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 23 నుంచి స్ట్రీమింగ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. దర్శకుడు సుజీత్ సోషల్ మీడియాలో మంగళవారం పోస్టు చేసిన ఓ నోట్ వైరల్‌గా మారింది. 'ఓజీ' విషయంలో తనను నమ్మి, ఎంతగానో సపోర్ట్ చేశారంటూ నిర్మాత డీవీవీ దానయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఓజీ' గురించి చాలామంది ఏదేదో మాట్లాడుతున్నారు. కానీ, సినిమాని ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకూ ఏం అవసరమనేది కొందరు మాత్రమే అర్థం చేసుకుంటారు. నా నిర్మాత, టీమ్ ఇచ్చిన మద్దతు గురించి మాటల్లో చెప్పలేనని పేర్కొన్నారు. సుజీత్ సడెన్‌గా ఈ పోస్టు పెట్టడంపై నెట్టింట చర్చ జరుగుతోంది. నిర్మాత దానయ్య, సుజీత్‌కు నిర్మాణ పరంగా విభేదాలు తలెత్తాయని ఇటీవల రూమర్స్ వచ్చాయి. దానిపైనే ఆయన ఇలా రియాక్ట్ అయి ఉంటారని కొందరు అభిప్రాయపడుతున్నారు. 'ఓజీ' చిత్రీకరణ దశలోనే.. నాని హీరోగా సుజీత్ ఓ చిత్రాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. 'ఓజీ' ప్రొడక్షన్ హౌస్ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపైనే దాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు. కానీ, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కొన్ని రోజుల క్రితం లాంఛనంగా ప్రారంభమైంది. దీంతో, దానయ్య– సుజీత్‌ల మధ్య దూరం ఏర్పడిందంటూ వార్తలొచ్చాయి.

# శృతి మించుతున్న సోషల్ మీడియా

## హీరోయిన్ల పెళ్లిళ్లపై అసత్య ప్రచారాలు





సోషల్ మీడియ ఆప్రచారంతో ఒక్కోసారి సినీతారల జీవితాలు ప్రమాదంలో పడుతుంటాయి. ముఖ్యంగా పెళ్లి విషయంలో ఇది ఎతంగానో వారి వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. ఇదేదీ పట్టించుకోకుండా విమర్శకులకు దీనిని ఎంజాయ్ చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల తీరు కారణంగా ఇప్పుడు హీరోయిన్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. సత్యమిది. ప్రజలను ఎక్కువగా ఆకర్షించేవి సినిమాలు, రాజకీయాలు. సామాజిక మాధ్యమాల వేదికగా వీటిపై చర్చకు అడ్డూ, అదుపు ఉండదు. చాలావరకూ సినిమా హీరోలు, హీరోయిన్లు వీటి గురించి పెద్దగా పట్టించుకోరు. ఎవరి సినిమాల్లో వాళ్లు బిజీగా ఉంటే, జనాలు మాత్రం వాళ్ల పెళ్లిళ్లు, హనీమూన్‌లు, వారి బిడ్డల నామకరణాలతో ఊపిరి సలపని అప్‌డేట్స్‌తో బిజీగా ఉంటున్నారు. ఓ రకంగా తమ సరదా తీర్చుకోవడం తప్ప నిజానిజాలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. గత కొన్నేళ్లుగా ఇవీ శ్రుతి మించిపోతున్నాయి. అందుకే పలువురు తారలు గట్టిగానే బదులిస్తున్నారు. పెళ్లికాని అగ్ర కథానాయికల్లో త్రిష ఒకరు. దీంతో త్రిష పెళ్లి ఎప్పుడూ హాట్ టాపికే. ఈ క్రమంలో ఇటీవల ఆమె పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో త్రిష కాస్త ఘాటుగానే స్పందించారు. 'నాకోసం నా జీవితాన్ని ప్లాన్ చేస్తున్న వాళ్లను నేను ప్రేమిస్తా. హనీమూన్ షెడ్యూల్ కూడా చెబుతారేమోనని వేచి చూస్తున్నా' అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఇక పెళ్లయిన హీరోయిన్ గురించి అయితే, ఆమె గర్భిణి అంటూ పోస్టులు పెట్టి, నానా హంగామా సృష్టిస్తుంటారు. ఇలాంటి వ్యాఖ్యలే మరోసారి ఆమె చెవిన పడటంతో సోనాక్షి తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. 16నెలలకు పైగా గర్భిణిగా ఉండటం వరల్డ్ రికార్డు ఉదర భాగంపై చెయ్యి వేసి ఫొటో దిగినందుకు ఇలాంటి వదంతులు సృష్టించారు. వాటికి మా సమాధానం ఇదే' అంటూ ఈ ఫొటోను పంచుకున్నారు. తెలుగు హీరోయిన్ అంజలిది అదే పరిస్థితి. 'నాకు తెలియకుండానే ఇప్పటికి నాలుగుసార్లు పెళ్లి చేశారు. ఇప్పుడు ఐదోసారి చేస్తున్నారు. నేను కూడా సోషల్ మీడియాలో దీని గురించి విన్నాను. నేను పెళ్లి చేసుకొని వేరే ఇంట్లో ఉంటున్నట్లు రాశారు. వాళ్లకు తెలియని విషమేమిటంటే నేను అవుట్ డోర్ షూటింగ్స్‌లోనే ఎక్కువగా ఉంటున్నా. ఆ వార్తకు, నాకు ఎలాంటి సంబంధం లేదు. అది ఫేక్ న్యూస్. పెళ్ళైతే చేసుకుంటా.. కానీ ఇప్పుడు కాదు. దానికి కొంచెం టైమ్ ఉంది' అంటూ వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇదే పరిస్థితి మృణాళ్ ఠాకూర్ ఎదుర్కొన్నట్లు తెలిపింది. 'నా స్నేహితులు, స్టైలిస్ట్ డిజైనర్లు, బంధువులు వరుసగా ఫోన్‌కాల్స్ చేసి తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకుంటున్నావా? అని అడుగుతున్నారు. ఆ అబ్బాయి ఎవరో నాకూ తెలుసుకోవాలని ఉంది. ఈ ఫన్నీ రూమర్ గురించి ఏం మాట్లాడాలో కూడా తెలియట్లేదు. త్వరలోనే పెళ్లవుతుంది. అయితే.. వరుడిని మీరే వెతికిపెట్టి నాకు చెప్పండి. కల్యాణ వేదిక, ఆ లోకేషన్ వివరాలు కూడా పంపండి. సరేనా? అని
వ్యంగ్యంగా సమాధానమిచ్చారు. ఇక ఈ జాబితాలో తమన్నా, శ్రుతిహాసన్, అనుపమ పరమేశ్వరన్, సాయిపల్లవి చాలామంది హీరోయిన్స్ ఉన్నారు. 'మాకు పెళ్లి కుదిరితే, మేమే చెబుతాం' అంటూ వాళ్లు మొత్తుకున్న సందర్భాలెన్నో. తెలుగు అగ్ర కథానాయకుడు ప్రభాస్, కథానాయిక అనుష్కలకు అయితే, సోషల్‌మీడియా ఎన్నిసార్లు పెళ్లి చేసిందో లెక్కేలేదు.

# నవీన్ పోలిశెట్టి...అనగనగా ఒక రాజు

జాతిరత్నాలు తరువాత మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాతో వచ్చాడు. ఇక ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇక దాని తరువాత నవీన్ నటిస్తున్న చిత్రం అనగనగా ఒక రాజు. కొన్ని కారణాల వలన ఆగుతూ వచ్చింది. మారి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నాడు. మొదట ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుంది అని చెప్పారు. ఆ తరువాత ఆమె ప్లేస్ ను మీనాక్షీ చౌదరి రీప్లేస్ చేసింది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, వీడియోలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక నవీన్ తన సినిమాకు ఏ రేంజ్ లో ప్రమోషన్స్ చేస్తుందో అన్న విషయం అందరికీ తెల్సిందే. ముఖ్యంగా అనగనగా ఒక రాజు సినిమా ప్రమోషన్స్ భాద్యత మొత్తం నవీన్ తన భుజాల మీద వేసుకున్నాడు. ప్రతి పండగకు అందరూ తమ సినిమావైపు తిరిగి చూసేలా ప్రమోషన్స్ చేస్తాడు. మొన్న దసరాకు ప్లలెటూరు వెళ్ళి అక్కడున్నవారితో సినిమా గురించి మాట్లాడి దసరా శుభాకాంక్షలు చెప్పించాడు. ఇప్పుడు దీపావళీకి కూడా మరో కొత్త కాన్సెప్ట్ తో వచ్చేశాడు. దీపావళీ టపాకాయలు అమ్ముతూ తన సినిమా గురించి చెప్పుకొచ్చాడు. అనగనగా ఒక రాజు ఫుల్ ఎంటర్ టైన్మెంట్. దీపావళీ నుంచి సంక్రాంతి వరకు ఇది పేలుతూనే ఉంటుందని చెప్పుకొచ్చాడు. అంతేకాకుండా అనగనగా ఒక రాజు నుంచి మొదటి సాంగ్ ను త్వరలోనే రిలీజ్ కానుందని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. ఇక ఈ ప్రమోషన్స్ చూసి .. నిజంగా నవీన్ జాతిరత్నం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 14 న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి ఈ సినిమాతో రాజుగారు ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.



# మళ్లీ అవకాశాలు అంగీకరిస్తున్నా

## నటి రేణూదేశాయ్ వెల్లడి

ఒకప్పుడు కథానాయికగా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన రేణూ దేశాయ్ దాదాపు 20 ఏళ్ల తర్వాత రవితేజ 'టైగర్ నాగేశ్వరరావు'లో కనిపించిన సంగతి తెలిసిందే. సంఘ సంస్కర్త హేమలతా లవణం పాత్రని పోషించారు. అయితే, ఆ సినిమా సమయంలో తనపై కొన్ని విమర్శలు వచ్చాయని తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆ ట్రోల్ చేసినవారు ఎవరూ తర్వాత తనకు క్షమాపణలు చెప్పలేదన్నారు.
'నేను 'టైగర్ నాగేశ్వరరావు' చేసిన సమయంలో నాపై విమర్శలు వచ్చాయి. కమ్‌బ్యాక్ ఇచ్చింది.. ఇక ఎక్కడ చూసినా కనిపిస్తుంది. ఎలాంటి సినిమాల్లోనైనా నటిస్తుందని రాశారు. ఇప్పుడు ఆ సినిమా వచ్చి రెండేళ్లు అవుతోంది. ఇప్పటివరకూ నేను మళ్లీ స్క్రీన్‌పై కనిపించలేదు. ఏ సినిమాకు సైన్ చేయలేదు. నేను సినిమాలు అంగీకరించలేదని నా గురించి అలా మాట్లాడిన వాళ్లు ఇప్పుడు వచ్చి క్షమాపణలు చెప్పరు. మాట్లాడేవారు ఎలాగైనా మాట్లాడతారంతే. నాకు నటన అంటే చాలా ఇష్టం. కానీ, అదే నా లక్ష్యం కాదు. 15 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీకి వచ్చాను. నేను డబ్బుకు ప్రాధాన్యం ఇచ్చే మనిషిలా కనిపిస్తాను. డబ్బును జాగ్రత్తగా ఖర్చు చేస్తాను.. కానీ, దానికి ప్రాధాన్యం ఇవ్వను. ఒకవేళ నేను అప్పటినుంచి ఇప్పటి వరకూ సినిమాలు చేస్తూ ఉన్నట్లైతే ఇప్పటికి చాలా మంచి పేరు వచ్చేదని రేణు చెప్పారు. తనకు ఇప్పుడు గొప్ప పాత్రలు వస్తున్నాయన్నారు. మహిళా ప్రాధాన్యం ఉన్న చిత్రాల్లో ఛాన్స్‌లు వస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అత్తగారి పాత్రకు ఓకే చేసినట్లు చెప్పారు. త్వరలోనే ఆ సినిమా ప్రారంభం కానుందన్నారు. అత్తాకోడళ్లకు సంబంధించిన కామెడీ చిత్రంగా అది రానున్నట్లు వెల్లడించారు. తనకు ఆధ్యాత్మిక మార్గం అంటే ఇష్టమని.. భవిష్యత్తులో సన్యాసం తీసుకునే అవకాశం ఉందని రేణూ దేశాయ్ చెప్పారు.



ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ రామ విద్యానికేతన్ హై స్కూల్ ఆవరణలో....

# ఘనంగా ఆజద్ హింద్ ఫౌజ్ దినోత్సవం




**జ్యోతి నగర్ ఎన్టిపిసి**
**అక్టోబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఆజాద్ హింద్ ఫౌజ్ దినోత్సవన్ని పురస్కరించుకొని ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అడ్డగుంట్టపల్లి శ్రీ రామ విద్యానికేతన్ హై స్కూల్ ఆవరణంలో మంగళవారం ఘనంగా ఆజాద్ హింద్ ఫౌజ్ దినోత్సవ వేడుక జరిగింది. ముందుగా ట్రస్ట్ నిర్వాహకులు దాసరి. స్వప్న మహేష్ పాఠశాల ప్రిన్సిపాల్ సూర్యదేవర జ్యోతి లు కలిసి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి సెల్యూట్ చేసినారు. ఆ తరువాత కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడినారు. ఆజాద్ హింద్ ఫౌజ్ రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ఆగ్నేయాసియాలో పంతొమ్మిది వందల నలభై రెండు సెప్టెంబరు ఒక్కటిన న భారతీయ స్వాతంత్ర్య యోధులు, జపాన్ సామ్రాజ్యం కలిసి ఏర్పాటు చేసిన సాయుధ శక్తి అని తెలిపినారు. బ్రిటిషు పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడం దాని ముఖ్య లక్ష్యం అని నేతాజీ దృడంగా నమ్మరని చెప్పారు. రెండవ ప్రపంచ యుద్ధపు ఆగ్నేయాసియా యుద్ధరంగంలో




జరిగిన యుద్ధంలో ఇది జపాను సైనికులతో కలిసి పోరాడిందని తెలిపారు. ఆ సైన్యాన్ని మొదట పంతొమ్మిది వందల నలభై రెండులో రాస్ బిహారి బోస్ నేతృత్వంలో భారతీయ యుద్ధ ఖైదీలు స్థాపించారని వివరించారు. ఆ యుద్ధఖైదీలు, మలయా, సింగపూర్ యుద్ధాల్లో జపాను వారు పట్టుకున్న బ్రిటిషు భారతీయ సైన్యానికి చెందిన సైనికులని వివరించారు. ఆసియాలో జరిగిన యుద్ధంలో జపాను పాత్రపై ఫౌజు నాయకత్వానికి, జపాను మిలిటరీకీ మధ్య తలెత్తిన విభేదాల కారణంగా ఈ మొదటి ఫౌజు కూలిపోయిందని తెలిపారు. అదే సంవత్సరం డిసెంబరులో దాన్ని రద్దు చేసారని అన్నారు. రాష్ బిహారీ బోసు ఫౌజును సుభాష్ చంద్రబోసుకు అప్పగించాడని వివరించారు. పంతొమ్మిది వందల నలభై రెండు లో ఆగ్నేయాసియాకు వచ్చిన సుభాష్ చంద్రబోసు, దీన్ని పునరుద్ధరించాడని వివరించారు. సైన్యం బోసు స్థాపించిన ఆజాద్ హింద్ ప్రభుత్వానికి చెందిన సైన్యంగా ప్రకటించారని వర్ణించారు. నేతాజీ సుభాష్ చంద్రబోసు ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా ఐ ఎన్ ఏ ను దృడమైన సైన్యాన్ని తయారు చేసి దేశ స్వాతంత్ర్యం సిద్ధించడానికి ముఖ్య పాత్ర వహించారాని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ సూర్యదేవర. జ్యోతి ట్రస్ట్ నిర్వాహకులు దాసరి. స్వప్న మహేష్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 21**
**పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గ అభివృద్ధే తనకు ధ్యేయమని నిరూపిస్తూ, నేడు రామగుండం శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ గోదావరిఖనిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలాన్ని స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఇది స్థానిక యువతకు, విద్యార్థులకు విద్యా సౌకర్యాలు కల్పించడంలో ఓ కీలకమైన ముందడుగు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గోదావరిఖనిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కొరవడి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకొచ్చాం. త్వరితగతిన పనులు ప్రారంభించేందుకు అవసరమైన భౌగోళిక అంచనాలు, శాసనబద్ధ విషయాలన్నీ పరిశీలించాం," అని తెలిపారు. స్థల పరిశీలనలో రోడ్ వెడల్పు కోసం అవసరమైన సెట్ బ్యాక్ ప్రాంతాన్ని కూడా ఆయన పరిశీలించారు. నిర్మాణం తుది దశకు చేరుకునేలోపు, ప్రతి చిన్న అంశాన్ని పరిశీలిస్తూ, నిబంధనల ప్రకారంగా అభివృద్ధి పనులు సాగించనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక ప్రజలలో ఈ కళాశాల ప్రతిపాదన పట్ల విశేష ఉత్సాహం



కనిపించడంతో పాటు, శాసనసభ్యులు తీసుకుంటున్న చొరవను సైతం వారు అభినందించారు. ఈ జూనియర్ కళాశాల నిర్మాణం ద్వారా గోదావరిఖని ప్రాంతానికి మరింత విద్యా ప్రాధాన్యత లభించనుండగా, వందలాది మంది విద్యార్థులు దీని ద్వారా లాభం పొందనున్నారు. శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ గారి నాయకత్వంలో, రామగుండం నియోజకవర్గం విద్య, ఆరోగ్యం, రవాణా తదితర అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకుసాగుతుందని విశ్వాసం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగల అధ్యక్షులు తదితరులున్నారు

# రోడ్డు వెడల్పులో నష్టపోయిన వారికి న్యాయం చేస్తాం...

## 800 మెగావాట్ల థర్మల్ యూనిట్ తీసుకొస్తాం... ఇక్కడ పెద్ద ఆడిటోరియం నిర్మిస్తాం... మంత్రి శ్రీధర్ బాబు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని అభివృద్ధి కోసం రాజ్ ఠాకూర్ ఎమ్మెల్యే శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని ప్రజలు అర్థం చేసుకొని సహకరించాలని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం రాత్రి గోదావరిఖని జవహర్లాల్ స్టేడియంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ నేతృత్వంలో జరిగిన దీపావళి సంబరాలు ఆ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తర్వాత ఆయన ప్రసంగించారు. రోడ్డు వెడల్పుల్లో నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించే కార్యక్రమం చేస్తామని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే కృషి వల్ల ఇక్కడ 800 థర్మల్ యూనిట్ రావడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. సినీ నటుడు ఆలీని ఇక్కడి కళాకారుల కోసం ఏం చేయాలి అని అడిగితే పెద్ద ఆడిటోరియం నిర్మించాలని చెప్పారని, సింగరేణి ఎన్టిపిసి సహకారంతో త్వరలోనే నిర్మిస్తామని అన్నారు సింగరేణి కార్మికులకు అన్ని రకాల ఆదుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. గోదావరిఖనిలోని కళాకారులు అందరికీ ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు అరకర వేణుగోపాల్ ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ఎన్టిపిసి ఈడి చందన్ కుమార్ సమంత ఆర్ జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ తదితరులు పాల్గొన్నారు మిమిక్రీ కళాకారుడు సినీ నటుడు శివారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సంగీత విభావరి కార్యక్రమంలో సినీ హాస్య నటుడు అలీ రచ్చ రవి, జబర్దస్త్ ఆర్టిస్ట్ బుల్లెట్ భాస్కర్ తాగుబోతు రమేష్ మొగలిరేకులు ఫేమ్ సాగర్ తదితరులు తమ ప్రదర్శనలు ఇచ్చారు.



# ఎన్టిపిసి స్పందన ఆధ్వర్యంలో రంగోలి పోటీలు ప్రారంభం






**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎన్టిపిసి రామగుండం అధికారుల స్పందన రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి క్లబ్ ఆవరణలో రంగోలి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం సుమారు 35 మంది మహిళలు ఈ రంగోలి పోటీలో పాల్గొన్నారు క్లబ్ ఆవరణలో చక్కగా ముగ్గులు వేసి దీపాలు అలంకరించారు. ఈ కార్యక్రమాన్ని క్లబ్ కార్యదర్శి సోనీ నిర్వహించగా జనరల్ మేనేజర్లు అధికారుల కుటుంబ సభ్యులు కుటుంబాలు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేయడం అత్యంత ఘోరమైన చర్య

## దుండగులపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి.?

## బీసీ అజాది ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్.



**కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 21/అక్షరం న్యూస్:**

ఉర్సు దర్గా ప్రాంతంలో సామాజిక సంస్కరణకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం పట్ల బీసీ అజాది ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ తీవ్రంగా ఖండించారు. జ్యోతిబావు పూలే వంటి మహాను భావులు సమాజంలో అణగారిన వర్గాలకు విద్య, సమానత్వం, హక్కుల కోసం జీవితాంతం పోరాడారని గుర్తు చేశారు. అలాంటి మహనీయుని విగ్రహాన్ని ధ్వంసం చేయడం సామాజిక విలువలపై దాడి చేసినట్టేనని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీస్ అధికారులు వెంటనే స్పందించి చర్య తీసుకుని దోషులను అరెస్ట్ చేసి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. లేకపోతేజిల్లావ్యాప్తంగా బీసీ అజాది ఫెడరేషన్ బహుళ స్థాయిలో ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు.

# సిరిసేడులో బాడీ ఫ్రీజర్ బాక్స్ వితరణ

## –షఫీ ఖాన్ ని అభినందించిన గ్రామ ప్రజలు



**కరీంనగర్/ఇల్లందకుంట/,అక్టోబర్21/అక్షరం న్యూస్:**

ఇల్లందకుంట మండలం సిరిసేడు ప్రజల అవసరం నిమిత్తం బాడీ ఫ్రీజర్ బాక్స్ ని షఫీ ఖాన్ తన సొంత నిధులతో కొనుగోలు చేసి మంగళవారం గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ కి వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా షఫీ ఖాన్ మాట్లాడుతూ... తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామ ప్రజలకు సౌకర్యం కోసం సుమారు 61వేల రూపాయల విలువ చేసే ఫ్రీజర్ బాక్స్ ని అందజేసినట్లు తెలిపారు. ప్రజల కోరిక మేరకు భవిష్యత్ లో వైకుంఠ రథం కూడా అందించనున్నట్లు తెలిపారు. పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ... షఫీ ఖాన్ ముందుకు వచ్చి పేద ప్రజల అవసరాలను తీర్చడానికి ముందుకు వచ్చినందుకు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. మరణించిన తమ కుటుంబ సభ్యుల కోసం ఈ అవకాశాన్ని వినియోగించుకోవలని తెలిపారు.. షఫీ ని స్ఫూర్తిగా తీసుకొని గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ యువకులు షఫీ ని ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ బుర్ర రమేష్, రేనుకుంట్ల కుమార్, మాజీ ఎంపిటిసి రేనుకుంట్ల చిన్న రాయుడు, మంగళంపల్లి సంపత్ కుమార్, రేనుకుంట్ల తారక్, కాంగ్రెస్ గ్రామ ఉప అధ్యక్షుడు పుట్ట రాజు, రఫీ, ఇల్లందకుంట ఆలయ కమిటీ ధర్మకర్త కురిమిండ్ల చిరంజీవి,బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, సారంగం, రామకృష్ణ, వైకుంఠం, అయిలయ్య, రమేష్, కుమార్, చింటూ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 21 అక్షరం న్యూస్:**
అనారోగ్యంతో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మైత్రి అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి పూర్వ విద్యార్థి మిత్రులు. రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన తీగల స్వామి ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న బేగంపేట గ్రామ జడ్పీహెచ్ఎస్ 2000-01 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. విద్యార్థులు అందరూ కలిసి రూ.34300 సేకరించిన నగదును మృతుని భార్య శైలజ, పిల్లలు సిరి చందన, మనీష్విని కీ సోమవారం అందచేయడం జరిగింది. ఈసందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ.. ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమన్నారు. భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయన్నారు. మిత్రుడు స్వామి కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతం కిరణ్ కుమార్, నగునూరి సతీష్,కేకర్ల సతీష్, ఊదరి రవి, గుజ్జుల అశోక్ రెడ్డి. చొప్ప అశోక్, చీరాల శ్రీనివాస్, మట్ట ఓదెలు, భోగ గోవర్ధన్, టి వేణు, తోట కుమార్, మృతుని తల్లి గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ మేనేజర్ గా పదోన్నతి...సన్మానించిన మాజీ సర్పంచ్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 21 అక్షరం న్యూస్ :**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన అంగూరి వంశీ అండర్ మేనేజర్ గా పదోన్నతి పొందగా గ్రామ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈయన ఆర్జీ-2 డివిజన్ వకీల్ పల్లె గనిలో ఓవర్ మెన్ గా విధులు నిర్వహిస్తూ ఇటీవల అంతర్గతంగా జరిగిన వ్రాత పరీక్షలో ఉతీర్ణుతులై పదోన్నతి పొందారు. ఈయన తండ్రి అంగూరి లింగయ్య సింగరేణిలో రిటైర్డ్ ఉద్యోగి కాగా, తమ్ముడు సురేష్ ప్రస్తుతం సురేష్ అడ్రియాల గనిలో విధులు నిర్వహిస్తున్నారు. అధికారిగా పదోన్నతి పొందిన అంగూరి వంశీ-అమూల్య దంపతులను మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు బాద్రపు ప్రశాంత్, కొప్పుల రవీందర్ రావు, మాజీ వార్డ్ సభ్యులు కొవ్వూరి సురేష్, సందవేన కుమార్, పబ్బ మొగిలి, బోగే సతీష్, బెజ్జాల రాజయ్య, కెక్కర్ల రమేష్ గౌడ్, అంగూరి లింగయ్య-లక్ష్మి, అంగూరి సురేష్-కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# పంట గిట్టుబాటు ధరకై 23న ధర్నాకు తరలండి




**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 21/అక్షరం న్యూస్ :**
-రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ తో ఈనెల 23న మహబూబాబాద్ కలెక్టరేట్ ముందు ధర్నా జయప్రదం చేయాలని ఆ సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల కట్టయ్య కోరారు. కేసముద్రంలోని అంబేద్కర్ సెంటర్లో నేడు ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న క్వింటాకు 3000,పత్తికి కి%శీ%టాకు 10000 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 23న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగు ధర్నా రైతాంగం పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.మొక్కజొన్నల కొనుగోలు మార్కెఫెడ్ ద్వారా జరిపించి దళారీల బారిన పడకుండా రైతాంగాన్ని కాపాడాలని అన్నారు. తడిసిన పత్తి,ఇతర పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి కనీస మద్దతు ధరణి చెల్లించాలని డిమాండ్ చేశారు. గత యాసింగి వరి రైతులకు క్వింటాల్కు 500 బోనస్ తీస్తానన్న రాష్ట్ర ప్రభుత్వ హామీ నీటి మీద రాతలా మారిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి మొక్కజొన్నలపై దిగుమతి సు%శీ%ఖాన్ని 11 శాతం తగ్గించటం వల్ల భారత రైతాంగం మరింత అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై రైతాంగం దేశ ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. అందులో భాగంగా ఈనెల 23న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరుగు నిరసన కార్యక్రమానికి రైతాంగంపెద్ద ఎత్తున హాజరు కావాలని కట్టయ్య పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘం మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు బొమ్మగాని ఎల్లయ్య తో పాటు గా పెరుమాళ్ళ జానకి రాములు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు నీ మర్యాదపూర్వకంగా కలిసిన తరుణ్ నాయక్.

**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 21/అక్షరం న్యూస్ :-**
ఈ దిశగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ని హైదరాబాద్ ననాక్రమ్ గూడ లోని తన సూగ్రహం లో కేసముద్రం యువజన నాయకులు వాంకుడొత్ తరుణ్ నాయక్ తన కాబోయే సతీమణి తో మర్యాద పూర్వకంగా కలిసారు. అదేవిధంగా తరుణ్ నాయక్ కుతన అనుభవాలను, విలువైన సూచనలను తెలియజేశారు.పార్టీ కోసం నిబద్ధతతో పని చేసే యువతకు ఎల్లప్పుడూ తన సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో
తమకు అవకాశం కల్పించి గెలిపించే విధంగా చూడాలని తరుణ్ నాయక్ హరీష్ రావు ని కోరారు.



# పెనుగొండ ఆటో యూనియన్ నిర్మిస్తున్న ఆలయ నిర్మాణానికి సమ్మి గౌడ్ చిరువేరు విరాళం

### మత సామరస్యానికి ప్రతీకగా పెనుగొండ ఆటో యూనియన్ - సమ్మయ్య గౌడ్
### దేవాలయం చుట్టూ స్టీల్ ఫెన్సింగ్ కు 20వేల రూపాయలు అందించిన సమ్మిగౌడ్
### మైసమ్మ తల్లి దీవెనలతో ప్రతి ఒక్కరూ క్షేమం: ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 21/అక్షరం న్యూస్ :**
-కేసముద్రం గ్రామం పెనుగొండ ఆటో యూనియన్ మత సామరస్యానికి ప్రతీకగా, ఆటో డ్రైవర్లకు, ప్రయాణీకులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దీవిస్తూ మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణం చేపట్టారు. యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ మాట్లాడుతూ గ్రామంలో ఆటో కేంద్రం వద్ద ఉన్న మైసమ్మ తల్లిని చెట్టు కింద కొలిచేవారమని, అనంతరం ఆటో డ్రైవర్ల సహకారంతో రేకుల షెడ్డుతో నీడను ఏర్పాటు చేసినప్పటికీ అందరినీ కంటికి రెప్పలా కాపాడుతూ మైసమ్మ తల్లికి శాశ్వత ఆలయ నిర్మాణం చేపట్టాలని సంకల్పించి ఆటో డ్రైవర్లు, గ్రామ పెద్దలు, మండలం లోని ప్రజా ప్రతినిధుల సహకారాన్ని కోరామని తెలిపారు. అడగగానే స్పందించి ఆలయం చుట్టూ ఏర్పాటు చేసే స్టీల్ ఫెన్సింగ్ కు మండల కాంగ్రెస్ నాయకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రూ..20 వేల ఆర్థిక సహాయం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.మామూలుగా ఆలయాలను హిందువులు మాత్రమే నిర్మిస్తారని కానీ అందుకు భిన్నంగా హిందు, ముస్లీం తేడాలు లేవని దేవుడు ఎవరికైనా ఒక్కరేనని విశ్వాసం వ్యక్తం చేస్తూ మత సామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందించదగ్గ విషయమని, అలాంటి వారితో నేను సైతం ఉండాలని, మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణంలో తనకు భాగస్వామ్యం కల్పించిన పెనుగొండ ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్, ఇతర సభ్యులకు సమ్మయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు షేక్ ఇమామ్ పాషా, తాటి వీరన్న,నాంచారి శ్రీను,ఈసాల లక్ష్మయ్య, కొండ బత్తుల నరేష్, దేవరపు వెంకన్న,తాటి ఉపేందర్,ముత్యం వెంకన్న బొమ్మర మల్లయ్య,షేక్ మదార్, తాటి కుమారస్వామి, షేక్ ఇమ్రాన్,షేక్ అమీర్, చిన్నబోయిన వీరన్న, పూజెం సంతోష్,కల్తీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా అథ్లెటిక్స్ గోల్డ్ మెడల్ విజేత ఆనందిని సన్మానించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 21 అక్షరం న్యూస్:**
భువనేశ్వర్‌లో జరిగిన జూనియర్ నేషనల్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ బ్రో%శీ%జ్ మెడల్ మరియు సౌత్ ఇండియా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరులో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో 600 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలానికి చెందిన బీసీ సంఘ నాయకుడు నల్లవెల్లిశంకర్ ద్వితీయ పుత్రిక నల్లవెల్లి ఆనంది ని సోమవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ మన తెలంగాణలో అమ్మాయిలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటున్నారు.గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన ఆనంది సౌత్ ఇండియా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం నిజంగా గర్వించదగిన విషయం.మహిళలు కష్టపడి శ్రమిస్తే ఎటువంటి లక్ష్యం సాధ్యంకాదని ఈ విజయం మరోసారి నిరూపించింది.ఈ విజయంతో యువతికి, ముఖ్యంగా అమ్మాయిలకు స్ఫూర్తి లభించింది.తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని నేను కోరుకుంటున్నాను రానున్న రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా తెలంగాణకు మంచి పేరు తెచ్చిపెట్టాలని ఆనందిని కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగ పల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు, క్రీడాకారిణి ఆనంది తండ్రి నల్లవెల్లి శంకర్ పోలు కనకయ్య తొట్ల ప్రసాద్ యాదవ్ గిరవేన ప్రవీణ్ యాదవ్ యాదవ సంఘం యూత్ అధ్యక్షులు అడ్డూరి రాజయ్య బండారిశివ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి: జిల్లా కలెక్టర్.

## ఈనెల 25తో ముగియనున్న సర్వే

**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 21 అక్షరం న్యూస్**
తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన “తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం “తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున %షుష్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅ/వశ్రీఖఅస్త్రుఖుతీఱంఱఅస్త్ర% అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలియ చేశారు.

# రామగుండం పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం - ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రోడ్డు వెడల్పు పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తిరామ గుండం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పర్యవేక్షించారు. ప్రభుత్వం పట్టణాభివృద్ధికి కట్టుబడి ఉన్న నేపథ్యంలో, బి పవర్ హౌస్ గడ్డ నుండి ప్రధాన రహదారి వరకు జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ పర్యవేక్షణలో ప్రజాప్రతినిధులు, పురపాలక అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించేందుకు రోడ్డు పనులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. ఈ రహదారి పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ఆర్థిక కార్యకలాపాలు వేగంగా సాగుతాయని తెలిపారు.పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండదని, గడువులోపే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.పర్యవేక్షణ సందర్భంగా స్థానికులు తమ సమస్యలు తెలియజేయగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రామగుండం పట్టణాన్ని ఆదర్శ నగరంగా మార్చే లక్ష్యంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీటి బాలరాజు, మాజీ కార్పొరేటర్లు, విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రియాంకా గాంధీ భర్తకు ఈడీ షాక్.. కేసులో రాబర్ట్ వాద్రాపై ఛార్జ్‌షీట్ దాఖలు..



**న్యూఢిల్లీ- నేటి కేసరి ప్రతినిధి**

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఈడీ షాక్ ఇచ్చింది. గుర్‌గ్రామ్ భూముల కొనుగోలు కేసులో వాద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఈ కేసులో పలుసార్లు వాద్రాను విచారించిన ఈడీ.. ఎట్టకేలకు ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. 2008లో గురుగ్రామ్‌లోని శికోపుర్ ఏరియాలో జరిగిన ల్యాండ్ డీల్ కేసులో ఈ ఛార్జ్‌షీట్ దాఖలైంది. వాద్రాకు చెందిన స్కైలైట్ హాస్పిటాలిటీ కంపెనీ సుమారు 3.53 ఎకరాల స్థలాన్ని వేరే సంస్థ నుంచి కేవలం 7.5 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే ఆ భూమిని తర్వాత డీఎల్‌ఎఫ్ కంపెనీకి సుమారు రూ.58 కోట్లకు అమ్మేసింది. ఎటువంటి డెవలప్‌మెంట్ చేపట్టకుండానే ఎక్కువ ధరకు ఆ భూమిని అమ్మేశారు. అక్రమ మార్గంలో రాబర్ట్ వాద్రా 50 కోట్లు లాభం పొందినట్లు ఈడీ ఆరోపించింది. ఈ కేసులో 18 గంటల పాటు ఆయన్ని ఈడీ విచారించింది. హర్యానాలో హూడా నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఈ ల్యాండ్ డీల్ జరిగింది. 2012లో అశోక్ ఖేమ్కా అనే ఆఫీసర్ ఆ ల్యాండ్ ముటేషన్‌ను రద్దు చేయడంతో ఈ కేసు బయటకువచ్చింది. ఈ కేసుకు సంబంధించి 2018లో వాద్రాపై ఎఫ్ఐర్ నమోదైంది. వాద్రాతో పాటు అప్పటి హర్యానా సీఎం భూపేందర్ సింగ్ హుడా సహా డీఎల్‌ఎఫ్ కంపెనీలను ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. ఈ కేసును కక్షపూరితంగా పెట్టారని.. భూమికి సంబంధించి ఎటువంటి అవకతవకలకు పాల్పడలేదని వాద్రా చెప్పారు. గాంధీ కుటుంబ వ్యక్తిని కావడం వల్లే అక్రమకేసును నమోదు చేశారని ఆరోపించారు.

## ఇంట్లో స్మార్ట్ మీటర్ ఏర్పాటు చేసిన ఒక రోజులోనే రూ. 1 లక్ష 70 వేల విద్యుత్ బిల్లు..



సాధారణంగా ఎవరైనా కొత్త విద్యుత్ మీటర్ ఏర్పాటు చేసుకున్నప్పుడు దాదాపు నెల రోజుల తర్వాత బిల్లు వస్తుంది. కానీ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియో ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ వీడియోలో ఒక వ్యక్తి కొత్త విద్యుత్ మీటర్ ఏర్పాటు చేసిన ఒక రోజు తర్వాత తనకు వచ్చిన విద్యుత్ బిల్లును చూసి నివ్వెరపోతున్నారు. విద్యుత్ మీటర్ ఏర్పాటు చేసిన మరుసటి రోజు బిల్లు రావడమెంటని ఆశ్చర్యపోతున్నారు. ఆ బిల్లు ఎంతో తెలుసా? అక్షరాల రూ.1.70 లక్షలు. ఆ వ్యక్తి తనకు వచ్చిన విద్యుత్ బిల్లు వీడియో సోషల్ మీడియాలో పోస్టు చేయగా, తెగ వైరల్ అవుతోంది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.

మీటర్ అమర్చిన మరుసటి రోజే రూ.1.70 లక్షల బిల్లు:విద్యుత్ బిల్లులకు సంబంధించి సోషల్ మీడియాలో ఇలాంటి అనేక వీడియోలు వైరల్ అవుతున్నాయి. అక్కడ ప్రజలు అధిక ఛార్జింగ్ గురించి ఫిర్యాదు చేస్తున్నారు. కానీ ఈ రోజుల్లో వైరల్ అవుతున్న వీడియో చూసిన తర్వాత ఇది అధిక ఛార్జింగ్ కంటే మరి ఎక్కువ. వేలల్లో కాదు.. లక్షల్లో బిల్లు రావడం షాక్‌కు గురి చేసిందని సదరు ఇంటి యజమాని చెబుతున్నాడు.

## తుపాకులతో హాస్పిటల్‌లోకి చొరబడిన ఐదుగురు వ్యక్తులు..

బీహార్‌లో మరోసారి కాల్పులు కలకలం రేపాయి. పాట్నాలో పరాస్ ఆస్పత్రిలోకి చొరబడిని ఐదుగురు వ్యక్తుల గ్యాంగ్ హాస్పిట్‌లో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తిని దారుణంగా కాల్చి చంపారు. మృతుడు బక్సర్ జిల్లాకు చెందిన చందన్ మిశ్రా ఇటీవలె జైలు నుంచి బెయిల్‌పై విడుదలై హాస్పిట్‌లో చికిత్స పొందుతుండగా హత్యకు గురయ్యాడు.వరుస హత్యలతో అట్టుడుకుతున్న బిహార్‌లో మరో మర్డర్ జరిగింది. రాజధాని పాట్నా లోని పారస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గ్యాంగ్‌స్టర్ చందన్ మిశ్రాను ప్రత్యర్థులు కాల్చిచంపారు. ఐదుగురు దుండగులు,ఐదు తుపాకులు , 50 సెకన్లలో చందన్ మిశ్రాను కాల్చి చంపి పరారయ్యారు. బక్సర్ జిల్లాకు చెందిన మాఫియా డాన్ చందన్ మిశ్రాపై 10 మర్డర్ కేసులు ఉన్నాయి. పారస్ ఆస్పత్రి %×జఖ%లో చికిత్స పొందుతున్న చందన్‌ను ఐదుగురు ప్రత్యర్థులు కాల్చి చంపారు.కాల్పుల దృశ్యాలు సీసీటీవీలో రికార్డయ్యాయి.17 రోజుల్లో బిహార్‌లో 46 హత్యలు జరగడం తీవ్ర సంచలనం రేపుతోంది. ఆస్పత్రి లోని రూమ్ నెంబర్ 209లో ఈ మర్డర్ జరిగింది. బాగల్పూర్ జైల్లో ఉన్న చందన్ మిశ్రాను చికిత్స కోసం కొద్దిరోజుల క్రితం ఆస్పత్రికి తరలించారు. బీజేపీ నేతల గోపాల్ ఖేమ్కాతో పాటు పలువురిని కాల్పి చంపిన ఘటనలు బిహార్ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని నితీష్ సర్కార్‌పై విపక్షం మండిపడుతోంది. సినిమా స్లయిల్లో గ్యాంగ్‌స్టర్ చందన్‌మిశ్రా మర్డర్ జరిగింది. తాపీగా ఒకరి తరువాత ఒకరు షూటర్స్ ఆస్పత్రి లోని %×జఖ%లో ఉన్న రూమ్ నెంబర్ 209కి వచ్చారు. చందన్ మిశ్రాపై బుల్లెట్ల వర్షం కురిపించారు. బిహార్ జంగిల్‌రాజ్‌లా మారిందని ఆర్జేడీ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. చందన్ మిశ్రా ఎన్నోహత్య కేసుల్లో నిందితుడిగా ఉన్నారని పోలీసులు వెల్లడించారు.



# విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం





## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్.,

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు త్యాగం, సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కుంటూ ముందుకు వెళ్లే యోధులు. విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రామగుండం పోలీస్ కమిషనర్ తో పాటు మంచిర్యాల జిల్లాల కలెక్టర్ కుమార్ దీపక్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఆర్ జి వన్ జి ఎం లలిత్ కుమార్, ఏన్టీపీసీ , ఆర్.ఎఫ్ సి.ఎల్ అధికారులు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు ఎస్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ మల్లేశం సారథ్యంలో సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహానుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నితీ, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో అమరవీరుల కుటుంబ సభ్యులకు అందించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పోలీస్ అండగా ఉంటుందని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సంబందించిన ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఎవో శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు ఆర్ఐలు ఆర్ఎస్ఐలు సిపిఓ సిబ్బంది స్పెషల్ పార్టీ ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# బదిలీపై వెళుతున్న అధికారికి ఆత్మీయ సన్మానం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 21 అక్షరం న్యూస్:**

జిఎం కార్యాలయంనందు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో మంగళవారం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ఐఇ విభాగం డిజిఎం గా విధులు నిర్వహిస్తున్న కె.చంద్రశేఖర్ రామగుండం-2 ఏరియాకు బదిలీపై వెళుతున్న సందర్భంగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, రామగుండం-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ సి.హెచ్.వెంకటరమణ ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ ఏరియాలో ఐఇడి విభాగం డిజిఎం గా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న చంద్రశేఖర్ ఏరియాలో వారు అందించిన సేవలు మరువలేనివని, విధి నిర్వహణలో నీతితో, అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారని, ముమ్ముందు అదే పనితీరు కనబరిచి మంచి పేరు సంపాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్లు వై.వి.శేఖర్ బాబు, కె.యాదయ్య, ఎస్వోటుజిఎంలు ఎం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్, విభాగాధిపతులు రాజేంద్ర కుమార్, బి.సుదర్శనం, జనార్ధనరెడ్డి, కాశీ విశ్వేశ్వర రావు, బి.వి.సత్య నారాయణ, షబ్బీరుద్దీన్, ఉదయ భాస్కర్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పొదుపు ఖాతాలపై కన్నేసిన ఐటీ శాఖ.. ఈ లావాదేవీలు చేస్తే జాగ్రత్త!




డబ్బు లావాదేవీలకు ప్రధాన వనరు పొదుపు ఖాతా. ఇక్కడ నగదు లావాదేవీలు ఎలక్ట్రానిక్‌గా జరిగితే అది ఎక్కడి నుండి వచ్చింది? ఎక్కడికి వెళ్లిందో తెలుసుకోవడానికి ఒక మార్గాన్ని కనుగొనవచ్చు. నగదు లావాదేవీలు చేసినప్పుడు, ఆదాయం ఎక్కడి నుండి వచ్చిందో.. ఆదాయపు పన్ను శాఖ కేవలం ధనవంతులకు మాత్రమే కాకుండా, సాధారణ ఆదాయం ఉన్నవారికి కూడా నోటీసులు జారీ చేస్తుంది. చాలా అసాధారణమైన లావాదేవీ జరిగితే, అది శాఖ దృష్టికి వస్తుంది. ఉదాహరణకు ఒక వ్యక్తి లావాదేవీ అతను ప్రకటించిన ఆదాయం కంటే ఎక్కువగా ఉంటే ఐటీ శాఖ దానిని గుర్తిస్తుంది. భారీ వ్యత్యాసం ఉన్న సందర్భాల్లో నోటీసు జారీ చేసి వివరణ అడుగుతుంది. డబ్బు లావాదేవీలకు ప్రధాన వనరు పొదుపు ఖాతా. ఇక్కడ నగదు లావాదేవీలు ఎలక్ట్రానిక్‌గా జరిగితే అది ఎక్కడి నుండి వచ్చింది? ఎక్కడికి వెళ్లిందో తెలుసుకోవడానికి ఒక మార్గాన్ని కనుగొనవచ్చు. నగదు లావాదేవీలు చేసినప్పుడు, ఆదాయం ఎక్కడి నుండి వచ్చిందో ఆధారాలు అందించాలి. ఐటీ గమనించగల కొన్ని ముఖ్యమైన పొదుపు ఖాతా లావాదేవీల వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి.సంవత్సరంలో పెద్ద మొత్తంలో నగదు డిపాజిట్లు:మీరు ఒక సంవత్సరంలో మీ అన్ని పొదుపు ఖాతాలలో రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదు జమ చేస్తే బ్యాంకులు దానిని ఆదాయపు పన్ను శాఖ దృష్టికి తీసుకువస్తాయి. ఆ నగదు అంతా ఎక్కడి నుండి వచ్చిందని అడుగుతూ మీకు ఐటీ నోటీసు రావచ్చు. ఆ డబ్బు ఎక్కడి నుండి వచ్చిందో మీరు రుజువు చూపించాల్సి ఉంటుంది.మీ క్రెడిట్ కార్డ్ వినియోగం రూ.10 లక్షలు దాటితే బ్యాంకులు, క్రెడిట్ కార్డ్ కంపెనీలు ఐటీ దృష్టికి తీసుకువస్తాయి. అదేవిధంగా మీరు రూ.1 లక్ష కంటే ఎక్కువ చెల్లింపు నగదు ద్వారా చేస్తే, అది కూడా ఐటీ దృష్టికి వస్తుంది.పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు:చాలా పెద్ద నగదు లావాదేవీలు నిర్వహించడం ఐటీ శాఖపై అనుమానాలను రేకెత్తిస్తుంది. అధిక నగదు ఉపసంహరణలు లేదా అధిక నగదు డిపాజిట్ల విషంలో ఐటీ శాఖ నోటీసులు పంపవచ్చు.ఆస్తి లావాదేవీ:30 లక్షల కంటే ఎక్కువ విలువైన ఏదైనా స్థిరాస్తిని కొనుగోలు చేసినా లేదా విక్రయించినా, ఆ సమాచారాన్ని సబ్-రిజిస్ట్రేషన్ విభాగం ఐటీ విభాగానికి పంపుతుంది. ఐటీ విభాగం దీనిని ధృవీకరిస్తుంది.ఒక నిష్క్రియాత్మక ఖాతా అకస్మాత్తుగా యాక్టివ్ అయితే.. చాలా కాలంగా నిష్క్రియంగా ఉన్న బ్యాంకు ఖాతా యాక్టివ్‌గా మారి, అతి త్వరలో మరిన్ని లావాదేవీలు ప్రారంభించినట్లయితే అది ఐటీతో అనుమానాలను రేకెత్తిస్తుంది. నోటీసు జారీ చేసి వివరణ కోరవచ్చు. అదేవిధంగా అధిక విలువ కలిగిన విదేశీ కరెన్సీ లావాదేవీలు, ఐటీఆర్‌లో ప్రకటించిన సమాచారంలో వ్యత్యాసాలు, బ్యాంకు నివేదించిన వడ్డీ ఆదాయం మొదలైన పరిస్థితులు కూడా ఐటీ శాఖ దృష్టిని ఆకర్షిస్తాయి.

# ప్రతిరోజూ బంగారం ధరలను నిర్ణయించేది ఎవరో తెలుసా?




దేశంలో బంగారం ధరలు రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. రాబోయే నెలల్లో గోల్డ్ రేట్ రూ. 2 లక్షల మార్క్ దాటే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే అసలు ఏరోజుకారోజు బంగారం ధరలు నిర్ణయించేది ఎవరు? బంగారం ధరలు ఒక్కో ఊరిలో ఒక్కోరకంగా ఎందుకు ఉంటాయి? ఇలాంటి డౌట్స్ మీకూ వచ్చాయా? అయితే ఇది మీ కోసమే.. బంగారం ధరలు ఏరోజుకారోజు మారడం మనం గమనిస్తూనే ఉన్నాం. అదేవిధంగా బంగారం ధరలు ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా ఉండడం కూడా మనం చూస్తునే ఉన్నాం. అయితే అసలు దీనికి గల కారణాలేంటి? రోజులో ఏ సమయానికి బంగారం ధరలు నిర్ణయిస్తారు? ఎవరు నిర్ణయిస్తారు? బంగారం ధరను నిర్ణయించే వ్యవస్థను లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ అంటారు. ఇది ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలను వెల్లడిస్తుంది. ఉదయం 10:30 గంటలకు ఒకసారి, మధ్యాహ్నం 3:00 గంటలకు మరోసారి బంగారం ధరలను ప్రకటిస్తుంది. దీన్ని బట్టి ప్రపంచమంతా బంగారం ధరలు అమలు అవుతుంటాయి. దేశాలు తమ టైమ్ జోన్ ప్రకారం ధరలను నిర్ణయించుకుంటాయి. భారత్ లో ఇండియన్ బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ఇండియన్ కరెన్సీలో ఈ ధరలను విడుదల చేస్తుంది. అయితే లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ అనేది సొంతంగా ధరలను నిర్ణయించదు. గ్లోబల్ మార్కెట్ ట్రెండ్స్, డాలర్-రూపాయి మారకం విలువ, ఇంపోర్ట్ ఫీజులు, డిమాండ్ అండ్ సప్లై వంటి అంశాలు పరిగణలోకి తీసుకుని ఈ ధరని నిర్ణయిస్తుంది. దీనికంటూ కొన్ని ప్రత్యేకమైన విధివిధానాలుంటాయి. దాన్ని బట్టే ధరలను లెక్క కడుతుంది. ఒక్కో ప్రాంతంలో ఒక్కోలా..బంగార ధర ప్రతి చోటా ఒకేలా ఉండదు. దేశంలోని ఒక్కో నగరంలో ఒక్కో ధర ఉంటుంది. స్థానిక జ్యువెలర్స్ అసోసియేషన్ల రూల్స్ ప్రకారం అలాగే స్టేట్ ట్యాక్స్‌లకు అనుగుణంగా బంగారం ధరలు ప్రాంతాన్ని బట్టి మారుతుంటాయి. అయితే ఈ మార్పు మరీ ఎక్కువగా ఉండదు. నగరాన్ని బట్టి కొద్ది స్థాయిలో మాత్రమే ధరల్లో మార్పులు కనిపిస్తాయి. వీటిని స్పాట్ రేట్స్ అంటారు. స్పాట్ రేట్స్ ను లోకల్ బులియన్ అసోసియేషన్స్ నిర్ణయిస్తాయి.

# బిజినెస్

## వందే భారత్ స్లీపర్ రైలు.. విమానం లాంటి సదుపాయాలు.. కళ్లు చెదిరే డిజైన్



ఈ రైలును (భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్) తయారు చేస్తోంది. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (%×జఫీ%) డిజైన్, సాంకేతిక సహాయాన్ని అందిస్తోంది. కైనెట్ రైల్వే సొల్యూషన్స్‌కు ఇలాంటి 120 రైళ్లను నిర్మించే కాంట్రాక్టు లభించింది.. భారత రైల్వేలు త్వరలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ స్లీపర్ వెర్షన్‌ను ప్రారంభించనున్నాయి. ఇప్పటివరకు చైర్ కార్‌గా మాత్రమే అందుబాటులో ఉన్న ఈ రైలు ఇప్పుడు సుదూర రాత్రిపూట ప్రయాణాలకు మరింత సౌకర్యవంతంగా మారుతుంది. వందేభారత్ ప్రారంభించినప్పటి నుండి దాని వేగానికి ప్రసిద్ధి చెందింది. ఇప్పుడు, దాని స్లీపర్ వెర్షన్ ప్రయాణీకులకు లగ్జరీ, సాంకేతికత పరిపూర్ణ సమ్మేళనాన్ని తెస్తుంది. వందే భారత్ స్లీపర్ రైలు కోసం మొదటి కోచ్ నమూనాను ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన 16వ అంతర్జాతీయ రైల్వే పరికరాల ప్రదర్శన 2025లో ఆవిష్కరించారు. కైనెట్ రైల్వే సొల్యూషన్స్ అనే ఇండో-రష్యన్ జాయింట్ వెంచర్ ద్వారా రూపొందించబడిన ఈ మోడల్ ఆధునిక, ఆకర్షణీయమైన, ప్రయాణీకులకు అనుకూలమైన రూపాన్ని కలిగి ఉంది. ప్రజా కార్యకలాపాలను ప్రారంభించడానికి ముందు, (రీసెర్చ్ డిజైన్స్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్) ద్వారా విస్తృతమైన ట్రయల్ రన్‌లు నిర్వహిస్తారు. అన్ని భద్రత, పనితీరు పారామితులను తనిఖీ చేసిన తర్వాత మాత్రమే దీనికి ఆమోదం లభిస్తుంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఈ కేక్ యమ కాస్ట్లీ గురూ!



బంగారం అనే పదం వినగానే నగలు, నాణేలు, పెట్టుబడులు గుర్తుకు వస్తాయి. కానీ మీరు ఎప్పుడైనా తినదగిన బంగారం గురించి విన్నారా? నిజానికి, మెరిసే పసుపు లోహం ఇప్పుడు స్వీట్లు, కేకులు, రాజ వంటకాలతో పాటు తళుక్కుమంటోంది. ఈ ధోరణి విదేశాలలోనే కాకుండా భారతదేశంలో కూడా ప్రజాదరణ పొందుతోంది. బంగారం అనే పదం వినగానే నగలు, నాణేలు, పెట్టుబడులు గుర్తుకు వస్తాయి. కానీ మీరు ఎప్పుడైనా తినదగిన బంగారం గురించి విన్నారా? నిజానికి, మెరిసే పసుపు లోహం ఇప్పుడు స్వీట్లు, కేకులు, రాజ వంటకాలతో పాటు తళుక్కుమంటోంది. ఈ ధోరణి విదేశాలలోనే కాకుండా భారతదేశంలో కూడా ప్రజాదరణ పొందుతోంది. కానీ ఒక ప్రశ్న తలెత్తుతుంది. తినదగిన బంగారం అంటే ఏమిటి? తినడానికి సురక్షితమేనా? ముఖ్యంగా, దాని ధర ఎంత? ముందుగా, “తినదగిన బంగారం” అనేది వేరే రకమైన లోహం కాదని తెలుసుకోవడం ముఖ్యం. ఇది మనకు ఆభరణాలుగా తెలిసిన అదే నిజమైన బంగారం. తేడా ఏమిటంటే దాని స్వచ్ఛత, దానిని ఉత్పత్తి చేయడానికి ఉపయోగించే ప్రక్రియ. తినదగిన బంగారాన్ని అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ ద్వారా శుద్ధి చేసి తయారు చేస్తారు. దానిని తినదగినదిగా చేయడానికి, చాలా సన్నని షీట్లు, రేకులుగా తగ్గించే స్థాయికి తీసుకువస్తారు.ఈ పొరలు చాలా సున్నితంగా, సన్నగా ఉంటాయి. అవి కొన్ని మైక్రోమీటర్ల మందం మాత్రమే ఉంటాయి. ఇది మానవ జుట్టు వెడల్పులో వెయ్యి వంతుకు సమానం. వాటి సున్నితత్వం ఎంతగా ఉందంటే, తేలికపాటి దెబ్బ కూడా వాటిని ఊడిపోయేలా చేస్తుంది. అందుకే అగ్రశ్రేణి చెఫ్‌లు, మిఠాయి తయారీదారులు వాటిని వంటలకు పూయడానికి తమ చేతులను ఉపయోగించరు.

బదులుగా ప్రత్యేక పట్టకార్లు లేదా మృదువైన బ్రష్‌లపై ఆధారపడతారు. ఈ సన్నని షీట్‌లను ఒకేసారి అనేక స్వీట్లను కప్పడానికి ఉపయోగిస్తారు. ఇవి సాధారణ ఆహారం కంటే కళలాగా కనిపిస్తాయి.తినదగిన బంగారం సాధారణంగా 24 క్యారెట్ల స్వచ్ఛమైనది. అంటే ఇందులో మలినాలు ఉండవు. తక్కువ క్యారెట్ లెక్కింపు ఉన్న బంగారం వినియోగానికి సురక్షితం కాదని నిపుణులు భావిస్తున్నారు. తక్కువ స్వచ్ఛత కలిగిన బంగారంలో తరచుగా రాగి లేదా వెండి వంటి ఇతర లోహాలు ఉంటాయి. ఇవి తిన్నప్పుడు చికాకు లేదా ఇతర ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయంటున్నారు వైద్య నిపుణులు. స్వచ్ఛమైన తినదగిన బంగారం %జు%175గా ధృవీకరించడం జరిగింది. ఇది వినియోగానికి సురక్షితమని నిర్ధారిస్తారు. ఆసక్తికరంగా, దీనికి రుచి, పోషక విలువలు లేవు. శాస్త్రీయంగా, ఇది శరీరం ద్వారా గ్రహించదు. మారకుండా విసర్జించడానికి కూడా వీలుకాదని వైద్య నిపుణులు చెబుతున్నారు.మార్కెట్లో ఈ షీట్ల ధర వాటి పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు, 50%ఇ50ఎఎ% (మిల్లీమీటర్లు) కొలిచే 5 బంగారు రేకుల చిన్న ప్యాక్ దాదాపు 300 రూపాయలకు దొరుకుతుంది. అదే పరిమాణంలో 10 షీట్ల ప్యాక్ ధర దాదాపు 412 రూపాయలు ఉంటుంది. అదేవిధంగా, వివిధ బ్రాండ్లు, పరిమాణాలలో అనేక ప్యాక్‌లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. 400 రూపాయల నుండి 600 రూపాయల వరకు పలుకుతుంది. ఈ చిన్న ప్యాక్‌లు ఆర్థికంగా చౌకగా అనిపించినప్పటికీ, 1 కిలోగ్రాము బంగారాన్ని నిల్వ చేయడానికి ఎన్ని మిలియన్ల షీట్‌లు అవసరమో ఊహించుకోండి. ఆ రేటుతో, 1 కిలోగ్రాము “తినదగిన బంగారం” ధర కోట్ల రూపాయలకు చేరుకుంటుంది. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఆహారాలలో ఒకటిగా నిలిచింది.

## ఈ పండు పోషకాల నిధి.. రాత్రంతా నానబెట్టి తింటే ఆ సమస్యలు రమ్మన్నా రావండోయ్..



ఐరన్ లోపంతో బాధపడేవారు అంజీర్ పండ్లను తినాలి.. ఎందుకంటే అవి హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతాయి. అంజీర్ పండ్లను తినడం ద్వారా, మీరు అనేక వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు.. అంజీర్ లోని పోషకాలు, ఖనిజాలు ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడతాయి.. అత్తిపండ్లు (అంజీర్)లో అనేకపోషకాలు దాగున్నాయి.. అంజీర్ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ప్రోటీన్, ఫైబర్, కాల్షియం, పొటాషియం, ఇనుము, రాగి అనేవి అంజీర్‌లో లభించే కొన్ని స్థూల.. సూక్ష్మపోషకాలు. ఇది శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుందని డైటీషియన్లు చెబుతున్నారు.ఉదయం ఖాళీ కడుపుతో రాత్రిపూట నీటిలో నానబెట్టిన అంజీర్ పండ్లను తినడం వల్ల బరువు తగ్గుతారు. అంజీర్ పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి.. కాబట్టి అవి బరువు తగ్గడానికి సహాయపడతాయి.ఐరన్ (ఇనుము) లోపంతో బాధపడేవారు అంజీర్ పండ్లను తినాలి.. ఎందుకంటే అవి హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతాయి. అంజీర్ పండ్లను తినడం ద్వారా, మీరు అనేక వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చు.అంజీర్ పండ్లు తినడం వల్ల మీ ముఖం ప్రకాశవంతంగా మారుతుంది. కాబట్టి మీరు రెగ్యులర్ గా అంజీర్ పండ్లు తినవచ్చు.. తద్వారా చర్మం ప్రకాశవంతంగా మారుతుంది.

అత్తి పండ్లలోని ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. షుగర్ కూడా కంట్రోల్ ఉంటుంది..అంజీర్ పండ్లు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.. అధిక ఫైబర్ ఉండటం వల్ల మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి.అంతేకాకుండా శరీర రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. పలు సమస్యలతో పోరాడటంలో సహాయపడుతుంది.అంజీర్ లోని పోషకాలు గుండె ఆరోగ్యం మెరుగుపడేందుకు సహాయపడతాయి.. ఎముకల ఆరోగ్యం కూడా బలోపేతం అవుతుంది.ఎలా తీసుకోవాలి..ప్రతి రోజూ ఉదయాన్నే నానబెట్టిన ఒక అంజీర్ పండు తినడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుందని డైటీషియన్లు చెబుతున్నారు.అంతేకాకుండా.. కావాలంటే.. రాత్రిపూట పాలతో కలిపి తీసుకోవచ్చు.. ఎలా తిన్నా.. డబుల్ ప్రయోజనాలను పొందవచ్చు..

## సత్తుపల్లి డిస్పెన్సరీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి


**సింగరేణి ప్రధాన ఆస్పత్రి సీ.ఎం.ఓ తో సమావేశంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ : ఎం.డి రజాక్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 21/అక్షరం న్యూస్‌బీ సత్తుపల్లి డిస్పెన్సరీలో మహిళా వైద్యురాలిని నియమించాలనీ సింగరేణి ప్రధాన ఆసుపత్రి సీ.ఎం.ఓ. కిరణ్ రాజ్ తో సమావేశంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ కోరారు. సత్తుపల్లి డిస్పెన్సరీ లో ఉన్న సమస్యలను సీ.ఎం.ఓ దృష్టికి తీసుకెళ్లారు .ముఖ్యంగా మహిళా వైద్యురాలిని నియమించాలని చాలాసార్లు ఐఎన్టీయూసీ ట్రేడ్ యూనియన్ ద్వారా మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందనీ, అలాగే స్ట్రక్చర్ కమిటీ సమావేశాలలో కూడా అడగడం జరిగిందనీ, డిస్పెన్సరీ నందు మహిళా ఉద్యోగులు మరియు కార్మిక కుటుంబాల కోసం ఒక మహిళా వైద్యురాలిని నియమించాలని ఉద్యోగుల కుటుంబ సభ్యులు కోరడం జరిగిందనీ, దీనిని దృష్టిలో పెట్టుకొని సత్తుపల్లి డిస్పెన్సరీకి మహిళా వైద్యురాలిని కేటాయించడం జరిగిందని, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. వారితోపాటు సత్తుపల్లి జేవిఆర్ఓసి, జేవిఆర్ సిహెచ్పి, పిట్ సెక్రటరీలు, ఎన్.రామారావు, పోగుల.నాగేశ్వరరావు, ఏరియా వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ ఎండి సత్తార్ పాష, సెంట్రల్ కమిటీ మెంబర్స్ సీతారామరాజు, రవిశంకర్, వెంకటేశ్వర్లు, బ్రాంచ్ కమిటీ మెంబర్స్ అలానే సత్తుపల్లి ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా దీపావళి వేడుకలు





ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 21(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని. అన్ని గ్రామాలలో దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగ తమ గృహాలను ప్రత్యేక విద్యుత్తు దీపాలతో అలంకరించి నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేకంగా లక్ష్మీదేవి పూజలు నిర్వహించారు సాయంత్రం వేళలో వాకిళ్ళ ముందు అందమైన ముగ్గులు వేసి ప్రమిదలు వెలిగించి రకరకాల రంగుల కాకర్లు పటాసులు కాల్చి సందడి చేశారు బాణాసంచ కాల్చా సంబరాలు చేసుకున్నారు అదేవిధంగా కాకర్లు కాలుస్తూ హ్యాపీ దీపావళి అంటూ కేరింతల కొడుతూ దీపావళి పండగ శుభాకాంక్షలు ఒకరికొకరు తెలియజేసుకున్నారు

## రవాణా శాఖ పాత్రదారులపైనే కాదు సూత్రధారులపై కూడా చర్యలు తీసుకోవాలి

- రవాణా శాఖ అవినీతిపై విచారణ జరిపించాలి
- రవాణా శాఖ సిబ్బంది ఆస్తులపై విచారణ చేపట్టాలి జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ అక్టోబర్ 21/ అక్షరం న్యూస్‌బీ రవాణా శాఖలో జరుగుతున్న అవినీతిపై ఉన్నతస్థాయి కమిటీ వేసి విచారణ జరిపించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రవాణా శాఖలో బస్సులు,లారీలు,ఫిట్ నెస్ సర్టిఫికెట్, లైసెన్స్ లు కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ లు ఇలా ప్రతి పనికి అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారని, దీనికోసం ప్రత్యేక ప్రైవేటు వ్యవస్థను ఏర్పాటు చేసుకొని మరి ఇష్టారీతిన వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ అయిన తర్వాత డీలర్లు, ఏజెంట్లు వసూలు చేసి అధికారులకు డబ్బులు ముట్ట చెబుతారని, చెక్ పోస్ట్ ల వద్ద ఇసుక లారీలు,ట్రాక్టర్ లు కాసుల వర్షం కురిపిస్తున్నాయని, ఓవర్ లోడుతో వెళ్ళే వాహనాలకు రేట్ ఫిక్స్ చేసుకొని దందా కొనసాగిస్తున్నారని ఆరోపించారు .నియోజకవర్గంలో నాయకులు చెప్పినట్టు ఇసుక లారీలకు, ట్రాక్టర్ లకు, స్కూల్ బస్సులకు రాయితీలు ఇస్తున్నారనేది బహిరంగ రహస్యమన్నారు. ప్రతి ఏటా స్కూల్ బస్సుల ఫిట్ నెస్ సర్టిఫికెట్ జారీ విషయంలో లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని, కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ అయిన తర్వాత డీలర్లు, ఏజెంట్లు డబ్బులు వాసులు చేసి అధికారులకు ముట్ట చెబుతారని, పిర్యాదులు వచ్చినప్పుడు అధికారులు తూతూ మంత్రంగా చెక్ పోస్ట్ లపై దాడులు చేసి చేతులు దులుపుకోవడం కాకుండా వీరి వెనుక ఉన్న సూత్రధారులపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. రవాణా శాఖలోని అవినీతి తిమింగలాలు బయటకు రావాలంటే కిందిస్థాయి సిబ్బంది నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు వారి ఆస్తులపై,వారి బినామీల ఆస్తులపై విజిలెన్స్ అండ్ ఏన్ఫోర్స్మెంట్ అధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బన్నీ, వినయ్, మురళి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# గుండె ఆగి చస్తున్న యువత....

# ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షేనా

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుమారు 89,523 మందికి రక్తపోటు
- ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు ప్రభుత్వం చేతుల్లోనే
- కొత్తగూడెం ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంకెప్పుడు కార్డియాలజిస్ట్ ను నియమిస్తారు...?
- రేడియాలజీ హబ్ లో నిరుపయోగంగా 2డి ఎకో పరికరాలు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 21/ అక్షరం న్యూస్ బీ ప్రజలకు నాణ్యమైన విద్యా, వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం దే.... ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు ప్రభుత్వం చేతుల్లోనే ఉంటుంది. ఈ రెండు రంగాలు బలహీనమైతే దేశం అభివృద్ధి కష్టమే అందుకే ఆరోగ్య సదుపాయాలను మెరుగుపరచడం, ప్రతి పౌరుడికి ఉచిత వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా గుర్తించాలి. ప్రజల ఆరోగ్యం, విద్యా హక్కులు ఏ సమాజానికైనా ప్రగతికి పునాది. కానీ ఈ రెండు రంగాలపైనా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న విమర్శలు పెరుగుతున్నాయి. పేదలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకోవడానికి వెనకాడే పరిస్థితి ఏర్పడింది. వైద్యశాఖలో వనరులు, ప్రత్యేక వైద్య నిపుణుల కొరత ఇవే ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏ మారు మూల గ్రామంలోనైనా పట్టణ ప్రాంతాల్లో అయిన నేడు ఎవరు మృతి చెందిన ఒకటే ప్రధాన కారణం కనపడుతోంది అది "హార్ట్ ఎటాక్" కానీ, ఇందులో ముఖ్యం గా కరోనా తర్వాత యువతే అధిక సంఖ్యలో గుండె సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారు. గుండె సంబంధిత వ్యాధులకు కారణాలను ముందే పసిగట్టి సరైన సమయంలో వైద్యం అందితే మాత్రం ఆ వ్యక్తిని బ్రతికించవచ్చు అని వైద్య నిపుణులు అంటున్నారు. కానీ ఇక్కడ సమస్య దీనికి భిన్నంగా ఉంది..... గుండె సంబంధిత వ్యాధులతో సతమతమైతే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చేందుకు ఇక్కడ సరైన వైద్యులు కానీ పరికరాలు కానీ అందుబాటులో లేవనే ఉద్దేశంతో ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళి లక్షలు ఖర్చుపెట్టి చికిత్స తీసుకునే పరిస్థితి ఏర్పడింది. ఒక్కో సారి ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లినా ఉపయోగం లేని పరిస్థితితో ఖమ్మం, హైదరాబాద్ వెళ్ళల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎందుకంటే ఇక్కడి ప్రైవేటు ఆస్పత్రులలో కూడా అత్యవసర పరిస్థిలో వైద్యం అందడం కష్టమే. హార్ట్ ఎటాక్ వచ్చిన వ్యక్తికి తక్షణ వైద్య సహాయం చాలా ముఖ్యం, ఎందుకంటే సమయం గడిచే కొద్దీ ప్రాణాపాయం పెరుగుతుంది. చికిత్స ఎంత త్వరగా అందిస్తే అంత మంచిది. గుండెపోటు వచ్చిన వెంటనే నిమిషాల్లో చికిత్స అందిస్తే బ్రతికే అవకాశాలు 90శాతం వరకు ఉంటాయి. ప్రతి నిమిషం తర్వాత ఈ అవకాశం 10శాతం వరకు తగ్గుతుంది. అత్యవసర సహాయం






అందకపోతే, 8 నిమిషాల తర్వాత గుండెపోటు ప్రాణాంతకంగా మారవచ్చు ఇలాంటి పరిస్థితిలో రోగిని తీసుకుని ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి నిరుపేదలు లక్షల అప్పు చేసి వైద్యం చేయించుకునే పరిస్థితి ఏర్పడింది. అందరికి హార్ట్ లో స్టంట్ వేసే అవసరం ఉండదు కానీ... ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్ళిన ప్రతి ఒక్కరి జేబులు గుల్ల చేసేందుకు స్టంట్ పేరుతో దోపిడి మామూలే...

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుమారు 89,523 మందికి రక్తపోటు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రక్తపోటు (బీపీ) వ్యాధి భయంకరంగా పెరుగుతోంది. తాజా ఆరోగ్య సర్వే వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుమారు 89,523 మంది ప్రజలు బీపీతో బాధపడుతున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ లెక్కలు చెబుతున్నాయి. ఈ సంఖ్య జిల్లా మొత్తం జనాభాలో గణనీయమైన శాతాన్ని సూచిస్తోంది. కానీ ఇలాంటి సర్వేలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, ప్రజల్లో బీపీ పై అవగాహన కల్పించడం, బీపీ తో బాధపడే వారి కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడంలో వైద్య ఆరోగ్య శాఖ విఫలమవుతొందని పలువురు ఆరోపిస్తున్నారు. అధిక రక్తపోటును నిర్లక్ష్యం చేస్తే గుండెపోటు, మూత్రపిండాల సమస్యలు, హార్ట్ స్ట్రోక్ వంటి ప్రాణాపాయ వ్యాధులకు దారి తీసే ప్రమాదం లేకపోలేదు. ఇలాంటి పరిస్థితిలో 2డి ఎకో, , ఈసీజీ లాంటి పరీక్షలు అధునాతన పరికరాలతో వైద్యం అందించేందుకు అనుభవజ్ఞులైన కార్డియాలజిస్ట్ ల అవసరం ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో 2డి ఎకో పరికరాలు అందుబాటులో ఉన్న పరీక్షలు అందుబాటులోకి తేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హృదయ సంబంధిత వ్యాధులను గుర్తించడంలో కీలకమైన ఈ సేవలు వైద్య ఆరోగ్య శాఖ నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### రేడియాలజీ హబ్ ఏర్పాటు చేసి నేటికి సుమారు మూడు సంవత్సరాలు....

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వెనుక కూలీలైన స్కూల్ రోడ్ నందు ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే సంకల్పంతో గత ప్రభుత్వం 2023 మార్చ్ న రేడియాలజీ హబ్ నందు "హార్ట్ స్పోక్ మోడల్" పేరుతో కోట్లు ఖర్చు చేసి రేడియాలజీ హబ్ లో 2డి ఎకో పరికరాలు సమకూర్చింది. ఏర్పాటు చేసి సుమారు మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని నాల్గవ సంవత్సరంలో అడుగుపెడుతున్నా ...2డి ఎకో పరీక్షలు నిర్వహించేందుకు ఒక కార్డియాలజిస్ట్ ను ఆరోగ్య శాఖ అధికారులు నియమించే పరిస్థిలో లేదంటే ఇక్కడి అధికారుల అలసత్వం నిర్లక్ష్యం ఎలా ఉందో గమనించవచ్చు. ప్రజలు, సామాజిక సంస్థలు ఈ నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.... జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక ఎమర్జెన్సీ యూనిట్లు, శిక్షణ పొందిన సిబ్బంది, వేగవంతమైన అంబులెన్స్ సేవలు ఏర్పాటు చేయాలనీ, ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటనే 2డి ఎకో పరికరాలను పూర్తి స్థాయిలో వినియోగం లోకి తెచ్చేందుకు మంచి కార్డియాలజిస్ట్ ను నియమించి, ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడి నుంచి పేద ప్రజలను కాపాడి, నాణ్యమైన వైద్యం అందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రాణం కన్నా విలువైనది ఏదీ లేదు... కానీ గుండెలు ఆగిపోతున్నా అధికారులు పట్టించుకోకపోవడం మన ఆరోగ్య వ్యవస్థ ఎంత బలహీనంగా మారిందో చూపిస్తోంది.ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు, నాయకులు ఈవిషయం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకుని త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆశిద్దాం.




## పాత్రికేయుడు రమేష్‌ను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి వంగల

,పెద్దపల్లి రూరల్,అక్టోబర్ 20 అక్షరం న్యూస్:

సీనియర్ పాత్రికేయుడు జిలుకర రమేష్ కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కాలు సర్జరీ అనంతరం చికిత్స పొందుతున్నారు.?ఈ విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి ఆదివారం సోమవారం కరీంనగర్ ఆసుపత్రిలో రమేష్ ను కలిసి పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు రమేష్‌కు మనో ధైర్యనని చెప్పి,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.రమేష్ ను పరామర్శించిన వారిలో మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి తో పాటు పందిల్ల మాజీ ఎంపీటిసి ధూపం సంపత్ ఉన్నారు.



# ఉమ్మడి కుటుంబం 90 మంది ఒకే చోట దీపావళి నోములు



పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 21 అక్షరం న్యూస్:
ఆరు తరాలుగా ఒకే చోట దీపావళి నోములు నోచుకోవడం మండలంలోని గంగారం గ్రామపంచాయతీ లో గల ఉషన్న పల్లి గ్రామంలో జరుగుతుంది వివరాల్లోకి వెళితే గ్రామంలోని చిన్న ముస్కు వాడ దాదాపుగా ఉమ్మడి కుటుంబం మొత్తం 22 ఫ్యామిలీలు మొత్తం జనాభా చిన్న పెద్దలు అందరూ కలిపి 90 మంది దాకా ఉన్నారు వీరు ప్రతి సంవత్సరం దీపావళి పండుగ ఒకే ఇంట్లో ఒకే చోట జరుపుకుంటారు దీపావళి పండుగ వచ్చిందంటే చాలు అందరం ఒకేచోట చేరి పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని వారు తెలిపారు రెండు మూడు కుటుంబాలు ఇద్దరు ముగ్గురు అన్నదమ్ములు ఉన్నా కూడా కొన్ని గ్రామాలలో దీపావళి పండుగ ఒకే చోట జరుపుకోవడం సాధ్యం కావడం ఎవరికి వారే పండుగ జరుపుకుంటున్నారు అలాంటిది గత దాదాపుగా 100 సంవత్సరాల క్రితం పూర్వీకులు ముత్తాతలు తాతలు, తండ్రులు ,కొడుకులు, మనుమలు ఇప్పటికీ అలాగే దీపావళి నోములు ఒకే చోట చేసుకుని అందరిని అబ్బురపరుస్తున్నారు పూర్వీకులను వివరణ అడగగా మాకు తెలిసినప్పటి నుండి మా తాతలు తండ్రులు మేము మా కోడండ్లు మా మనమరాల్లు అందరము కలిపి ప్రతి సంవత్సరం దీపావళి నోములు ఒకే చోట జరుపుకుంటున్నామని గ్రామంలో పెద్ద కుటుంబం గా ఉన్నామని తెలిపారు చిన్నచిన్న వివాదాలకు కుటుంబాలు దూరం కాకుండా పండుగ వచ్చిందంటే అందరూ కలిసి ఒకే చోట చేసుకోవాలని వారు తెలిపారు ఒక శ్రీరాంపూర్ మండలమే కాకుండా జిల్లా ,రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఇంతమంది ఒకేచోట నోములు నోచుకోవడం మేము ఎక్కడా చూడలేదని ఇలాంటి పండుగలు అందరూ కలిసి జరుపుకుంటేనే అది పెద్ద పండుగ అవుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ సందర్భంగా కొందరు గ్రామస్తులు మాట్లాడుతూ మా ఉషన్న పల్లి గ్రామంలో ఇంత మంది ఉమ్మడి కుటుంబం ఒకే చోట దీపావళి నోముల నోచుకోవడం చాలా గొప్ప విషయమని గ్రామానికి ఆదర్శంగా నిలుస్తున్నారని వారు అన్నారు

# ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులు

**కొంచెం పరధ్యానంలో ఉన్నా... కాంట్రాక్ట్ కార్మికురాలి నిండు ప్రాణాలు గాలిలో కలిసేవి**


**కాంట్రాక్టు కార్మికుల వర్క్ ఆర్డర్లో లేని పనులను కార్మికులతో చేపించవద్దు**

**సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య రమేష్ డిమాండ్**

**సివిల్ జిఎం కార్యాలయం వద్ద ధర్నా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ అక్టోబర్ 21/అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం సింగరేణి కార్పొరేటు ప్రాంతంలో ఉన్న సెంట్రల్ వర్క్ షాప్ లో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల చేత జంగిల్ కటింగ్ చేపిస్తున్నారని ,దానివల్ల కాంట్రాక్టు కార్మికులకు పని భారమే కాక ప్రాణ నష్టం కూడా ఉంటుందని ,సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని వెంటనే అట్టి పనిని చేపించకూడదదని, ప్రత్యామ్నాయ పనులు ఇవ్వాలని సింగరేణి సివిల్ జిఎం కార్యాలయంలో ఎఈ కలిసి సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య రమేష్ మాట్లాడుతూ సెంట్రల్ వర్క్ షాప్ లో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జంగిల్ పని ఇవ్వకూడదని వర్క్ ఆర్డర్లో లేని పనులను చేపించవద్దని సదరు కాంట్రాక్టర్ కి సెంట్రల్ వర్క్ షాప్ డివైజియం కి అనేక సార్లు చెప్పినప్పటికీ విషయాలు సరిగా వినకుండా, కాంట్రాక్ట్ కార్మికులతో అటువంటి పనులు చేపించవద్దని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని ఆయన విమర్శించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పని ఒత్తిడి భారాన్ని పెంచి వారిని మానసికంగా ఇబ్బందులు పెడుతూ, చెప్పిన పని చేయాల్సిందే అనే పెత్తనాన్ని సంబంధిత అధికారులు ఇటువంటి వైఖరి పై సరైనది కాదని ఆయన అన్నారు. ప్రమాదకరమైనటువంటి పనులు చేపించడం వల్ల ఈరోజు మహిళా కార్మికురాలు పై భుజం దాకా కట్లపాము కాటేసే వరకు వచ్చిందన్నారు. అప్రమత్తంగా ఉన్న తోటి కార్మికులు అలజడి చేయగా ఆ పాముని పట్టుకొని సదరు కార్మికురాలని కాపాడారని భూక్యా రమేష్ తెలిపారు. గతంలో అనేక మార్లు ఇట్టి పనుల పట్ల పనులను చేపించవద్దని ఎన్నిసార్లు చెప్పినప్పటికీ అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల నేడు ప్రాణాలు పోయే ప్రమాదంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు వారి జీవితాలను పణంగా పెట్టి పెడుతున్నారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సింగరేణి అధికారులు దృష్టి పెట్టి యంత్రాలతో అటువంటి పనులు చేపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు నాయకులు సూరం ఐలయ్య, గుగులోత్ సక్రం, వెంకటేష్, స్వాతి, రాధ, ఇరానీ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని అత్యుత్తమ స్థాయికి ఎదగాలి

**కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) అక్టోబరు 21: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని అత్యుత్తమ స్థాయికి ఎదగాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మండలంలోని ఖిలాషాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మంగళవారం ఆకస్మికంగా సందర్శించి స్టాఫ్ రిజిస్టర్ ను పరిశీలించి ఈ రోజు హాజరైన ఉపాధ్యాయులతో పాటు సెలవు పెట్టిన ఉపాధ్యాయుల వివరాలను స్పెషల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంట గదిలోని వంట సరకుల నాణ్యతను పరిశీలించి, తాజా కూరగాయలను మాత్రమే వాడాలని, మెనూ ప్రకారం బోజనం తయారు చేయాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులతో పలు అంశాలపై కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ప్రణాళికబద్ధంగా చదివి అత్యుత్తమ స్థాయికి ఎదిగి జిల్లాకు మంచి పేరు తెవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఫణికిషోర్, కెజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ చైర్మన్ పద్ధతి మార్చుకోకపోతే ఊరుకునే ప్రసక్తే లేదు రాగి శ్రీనివాస్ రెడ్డి



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 21 (అక్షరం న్యూస్)
ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకుడి పై. ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించడం తీవ్రమైన చర్యని దీనికి నిరసనగా బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి ఆదేశాలతో ఆలయ అర్చకుడు వీరభద్రయ్య కు సాంఘిక భావం తెలిపిన బిజెపి నాయకులు ఈ సందర్భంగా బిజెపి నాయకులు రాగిణి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చైర్మన్ కేవలం ఆలయ అభివృద్ధి అదేవిధంగా స్వామివారికి పూజలు చేసే విషయాల్లో తల దూర్చి మేము చెప్పిన విధంగానే మేము చెప్పిన సమయానికి పూజలు చేయాలని లేకపోతే వేరే అర్చకుడు తీసుకొచ్చి పూజ చేయిస్తామని నువ్వేం చేయలేవని ఏం చేసుకుంటావో చేసుకో అని ఇష్టం వచ్చినట్టు అసభ్య పదజాలం నీ ఉపయోగించి మాట్లాడడం సరైనటువంటి పద్ధతి కాదని ఇలాంటి పద్దతిని ఆలయ చెర్మన్ మార్చుకోవాలని చైర్మన్ బాధ్యత ఏందో అది తెలుసుకొని అది సక్రమంగా నిర్వహించాలని కానీ దేవుడికి చేసే పూజల విషయంలో తలదూర్చితే ఊరుకునే సమస్య లేదని హెచ్చ రించారు . ఆలయ చైర్మన్ కి చిత్తశుద్ధి ఉంటే గుడికి వివిధ రకాల రూపంలో నిధులు తెప్పించి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని పూజల విషయంలో పెత్తనాలు చేయకూడదని చైర్మన్ గ్రహించాలని అన్నారు అదేవిధంగా ఈ విషయం లో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు. చోరువాతీసుకొని గుడి చైర్మన్ ని హద్దుల్లో పెట్టాలని అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు రాగిడి శ్రీనివాస్ రెడ్డి రాంనేని రాజేంద్రప్రసాద్ దాత రాకేష్ పటేల్ ఆది సతీష్ అనిల్ రావు చర్లపల్లి రాజు సత్యనారాయణ తోట్ల సతీష్ కరెంగుల నవీన్ లింగాల గోపాల్ రెడ్డి బిక్షపతి సాయి వర్షిత్ రాపర్తి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# ఇబ్రహీంపూర్ లో 10కిలోల బంగారు తీగ చేప



జనగామ జిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) అక్టోబర్ 21:
మండలంలో ని ఇబ్రహీంపూర్ చెరువులో మంగళవారం పది కిలోల బంగారు తీగ చేప చిక్కింది. ఈ ఘటనతో గ్రామస్థులు చెరువు వద్దకు చేరుకుని ఆసక్తిగా వీక్షించారు. చేపను కొనుగోలు చేయడానికి పలువురు అధిక మొత్తంలో డబ్బు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఇలాంటి పెద్ద చేప పడటం ఇదే మొదటిసారి అని ముదిరాజ్ సంఘం సభ్యులు తెలిపారు

# రామగుండంలో 243 కోతులు పట్టివేత



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం నగర పాలక సంఘం పరిధిలో దాదాపు అన్ని డివిజన్లో కోతుల బెడద తీవ్రంగా ఉంది. ప్రతి వీధిలో గల్లీలో కోతులు ఇళ్లపై చెట్లపై రోడ్లపై సంచరిస్తున్నాయి. చివరికి ఎన్టిపిసి టౌన్షిప్ లో కూడా కోతులు విచ్చలవిడిగా వీరవిహారం చేస్తున్నాయి. ఈ విషయం నగరపాలక సంస్థ గతంలోనే కోతులు పట్టే వరికి టెండర్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో.నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏజెన్సీ సహకార%శీ%తో మంగళవారం రామగుండం లో 243 కోతులను బంధించి మహదేవపూర్ అటవీ ప్రాంతంలో వదిలివేసినట్లు అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు ) కమీషనర్ జె.అరుణశ్రీ తెలిపారు.



## కిరాణం షాపులో భారీ చోరీ

మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 21/అక్షరం న్యూస్ :-కేసముద్రం స్టేషన్ పరిధి లో మా చాముండా కిరాణా షాప్ నందు ఈ నెల 20 న గుర్తు తెలియని దొంగలు అర్ధ రాత్రి సుమారు 01:00 గంటలకు షాప్ తాళాలు పగులగొట్టి షాప్ లోకి ప్రవేశించి సిగరెట్ కాటన్ బాక్స్ లు,మరికొన్ని కిరాణా సామాన్లను,10 వేల రూపాయల చిల్లర నగదును దొంగాలించుకు పోయారని ,షాప్ లో ఉన్నసి సి టి వి కెమెరాలను కుడా ద్వంసం చేశారని పోయిన వాటి విలువ మొత్తం 1,80,000 రూపాయలు ఉంటాయని షాప్ యజామని దేవాశి పెరాజా రాం ఫిర్యాదు ఇవ్వగా ఫిర్యాదు పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కేసముద్రం ఎస్ ఐ కె. క్రాంతి కిరణ్ తెలియజేసారు.

## వరుణ్ సాయి హాస్పిటల్‌లో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

**సేవల నాణ్యతను పరిశీలించిన డా. వాణిశ్రీ**



పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 21 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణంలోని వరుణ్ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వాణిశ్రీ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లోని వివిధ విభాగాలను పరిశీలిస్తూ, రోగులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యత, రికార్డుల నిర్వహణ, శుభ్రత వంటి అంశాలను సమీక్షించారు.

హాస్పిటల్‌లో సేవల ప్రదర్శనపై సిబ్బందితో చర్చించిన డా. వాణిశ్రీ, "ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ ధరల పట్టిక ప్రకారం మాత్రమే ఫీజులు వసూలు చేయాలి. రోగులకు అందించబడుతున్న సేవల వివరాలు, ఛార్జీలు బోర్డు రూపంలో రిసెప్షన్ వద్ద స్పష్టంగా ప్రదర్శించాలి" అని సూచించారు. ప్రజలకు పారదర్శకమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రతి ఆస్పత్రి లక్ష్యంగా ఉండాలని ఆమె అన్నారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. బి. శ్రీరాములు, డా. కె.వి. సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. హాస్పిటల్ సిబ్బంది తనిఖీకి సహకరించారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

దీపావళి పర్వదినం సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మంగళవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం రామగుండం ప్రాంత అభివృద్ధిపై ఇద్దరూ చర్చించారు. ముఖ్యంగా రామగుండంలో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్‌ను త్వరలో ప్రారంభించాలని ఎమ్మెల్యే కోరారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని, ఇప్పటికే బోర్డు ఆమోదం తెలిపిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ ప్రాజెక్ట్ అమలులోకి వస్తే పరిశ్రమల అభివృద్ధితో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

అలాగే పాలకుర్తి మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలనే ప్రతిపాదనను కూడా ఎమ్మెల్యే ప్రస్తావించారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు.రామగుండం ప్రాంతంలో పరిశ్రమలు, నీటి వనరులు అభివృద్ధి చెందే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఇద్దరూ విశ్వాసం వ్యక్తం చేశారు.

# కంకర పరిచారు... రోడ్డు మరిచారు





ఓదెల /పెద్దపల్లి అక్టోబర్ 21(అక్షరం న్యూస్)

ఓదెలమండల పరిధిలోని పోత్కపల్లి . నుండి కాల్వ శ్రీరాంపూర్ వరకు అనేక కోట్లతో తారురోడ్డు వేస్తామంటూ ఉన్నరోడ్డును తవ్వేసి కంకర పరిచేశారు.

కంకర పరిచి వదిలేయడంతో వాహనదారులు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పోత్కపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ వరకు తారురోడ్డు వేస్తామంటూ ఉన్నరోడ్డును తవ్వేసి కంకర పరిచేశారు. దానిమీద రోలర్ తొక్కించి, గ్రావెల్ డస్ట్ పరిచి తారు వేయడం మరిచారు. దీంతో ఆ కంకర మీదు గా ద్విచక్రవాహనాలలో వెళ్లలేక, కాలినడక కూడా సాగించలేక వాహనదారులు ప్రజలతో పాటు, ఆ మార్గంలో వ్యవసాయ భూములు కలిగిన రైతులు లబోదిబో మంటున్నారు. అదేవిధంగా ఈ రోడ్డు వెంట ఉన్న గ్రామాలకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు వాహనాలు వెళ్లడంతో విపరీతమైనటువంటి దుమ్ము లేచి ప్రయాణికులకు గ్రామాల ప్రజలకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా జీలకుంట చిన్న కొమిర పందిళ్ళ గ్రామాలలో ప్రజలకు ఈ కంకర రోడ్పై వాహనాలు వెళు తున్న సందర్భంగా విపరీతంగా కంకరలేచి గ్రామాలలో ఉన్న ప్రజలకు తలిగి అనేక గాయాలు అవుతున్నాయని

ఈ గ్రామాలకు రోడ్డు సౌకర్యం

కోసం రోడ్డు నిర్మాణం జరుగుతుందంటే ప్రజలు చాలా సంతో షించారు. అయితే ఆ రోడ్డు అర్ధాంతరంగా ఆగిపోవడంతో నరకయాతన అనుభవిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కంకర పరిచి వదిలేసిన రోడ్డును పూర్తి చెయ్యాలని కోరుతున్నారు.

## అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత





**వారి సేవలు మరువలేనివి.. వెలకట్టలేనివి**

**కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 21: దేశ సమగ్రతలో భాగంగా సమాజ భద్రతతో పాటు ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా

విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేస్తున్న క్రమంలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల త్యాగాలను స్మరించుకోవడం వ నందరి బాధ్యత అని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినంసందర్భంగా జిల్లాలోనే రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న అతి పెద్ద పోలీసు అమరవీరుల శాంతి స్తూపం వద్ద కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో పాటు వెస్ట్ జోన్ డిసీపీ రాజమహేంద్ర నాయక్, వెస్ట్ జోన్ పరిధిలోని ఏసీపీలు, సిఐలు.ఎస్ఐలుమంగళవారంపుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇటీవల నిజామాబాద్ లో పాత నేరస్థుడి చేతిలో దారుణ హత్యకు గురైన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగాకలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని, సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు నిస్వార్థంగా పని చేస్తున్నారని అన్నారు. విధి నిర్వహణలో అసువుల బాసిన పోలీసుల త్యాగాలు మరువలేనివని, వాటి విలువలు వెలకట్టలేనివని అన్నారు. ఎండ,వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగ.. పబ్బాల్ని కూడా త్యజించి పోలీసులు విశ్రాంతి లేని ఉద్యోగులుగా పని చేస వుంటారని, ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరించుకోవడం మనం దరి కర్తవ్యమన్నారు. శాంతి భద్రతలను అదుపులో పెడుతూ..నేరగాళ్లను నియంత్రిస్తూ ప్రతి రోజు ఒక చాలెంజ్ పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని, పోలీసు అమరవీరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకోని, వారి ఆశయాలను నేరవేర్చడానికి అందరూ అంకిత భావంతో కృషి చేయాలని, ప్రతి ఒక్కరు శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జనగామ, స్టేషన్ ఘనాపూర్,వర్ధన్నపేట ఏసీపీలు పండరి చేతన్ కుమార్, బీంశర్మ, అంబటి నర్సయ్య, సిఐలు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, జానకిరామ్ రెడ్డి, అబ్బయ్య, సత్యనారయణ రెడ్డి, శ్రీనివాస రావు, ఎస్ఐలు దూదిమెట్ల నరేష్ యాదవ్, నవీన్, శ్రావణ్, రామరావు, నగేష్, సాయిబాబు, రాజు, వినయ్ కుమార్. ఏఎస్ఐ కట్టమల్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టిపిసి అధికారిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని అధికారుల సంఘం (నియర్) నల్ల బ్యాడ్జీలతో నిరసన





జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్ టి పి సి రామగుండం తెలంగాణ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 176 మెగా వాట్ల సోలార్ పవర్ స్టేషన్ లో ఈ నెల 9న జరిగిన ప్రమాదంలో ఒక కాంట్రాక్ట్ కార్మికుడు వాటర్ క్యాన్ దింపుతుండగా మీద పడి మృతి



చెందాడు. ఈ సంఘటనపై ఎన్టిపిసి యాజమాన్యం తక్షణమే స్పందిస్తూ సంబంధిత ఇంజనీరింగ్ ఇంచార్జ్ డీజీఎం రాజ్ కుమార్ ను సస్పెండ్ చేసింది. ఈ సంఘటనపై అధికారులతో ఎంక్వైరీ కమిటీ వేసింది. అయితే రామగుండం ఎన్టిపిసి అధికారుల సంఘం నియర్ ఈ విషయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సస్పెన్షన్ ఎత్తివేయాలని నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సోమవారం ఎన్టిపిసి రామగుండం తెలంగాణ ప్రాజెక్టులో అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఆఫీసులు, కార్యాలయాలు ఆస్పత్రులు, డిపార్ట్మెంట్ల లో పనిచేసే అధికారులందరూ ఈ సంఘటనను ఖండించారు. ఈనెల 27వ తేదీన గేట్ మీటింగ్ నిర్వహిస్తామని అధికారుల సంఘం అధ్యక్షులు మహేందర్ కుమార్ ప్రధాన కార్యదర్శి నితీష్ కుమార్ తెలిపారు. ఈ లోగా యజమాన్యం నుంచి సానుకూల స్పందన రాగలదని ఆశిస్తున్నామని అన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేసిన యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మహేష్



కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 21/అక్షర న్యూస్: ఇల్లందకుంట గ్రామానికి చెందిన మారేపల్లి రాజకశయ్య ఇటీవల కాలంలో అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగారం మహేష్ పరమర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరికీ ఎలాంటి ఆపద వచ్చినా మీ కుటుంబ సభ్యునిగా ఉంటూ నా వంతు సహాయాన్ని అందిస్తానని గ్రామ ప్రజలకు తెలిపారు.

## మళ్లీ అవకాశాలు అంగీకరిస్తున్నా

**నటి రేణూదేశాయ్ వెల్లడి**



ఒకప్పుడు కథానాయికగా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన రేణూ దేశాయ్ దాదాపు 20 ఏళ్ల తర్వాత రవితేజ 'టైగర్ నాగేశ్వరరావు'లో కనిపించిన సంగతి తెలిసిందే. సంఘ సంస్కర్త హేమలతా లవణం పాత్రని పోషించారు. అయితే, ఆ సినిమా సమయంలో తనపై కొన్ని విమర్శలు వచ్చాయని తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆ ట్రోల్ చేసినవారు ఎవరూ తర్వాత తనకు క్షమాపణలు చెప్పలేదన్నారు.
'నేను 'టైగర్ నాగేశ్వరరావు' చేసిన సమయంలో నాపై విమర్శలు వచ్చాయి. కమ్‌బ్యాక్ ఇచ్చింది.. ఇక ఎక్కడ చూసినా కనిపిస్తుంది. ఎలాంటి సినిమాల్లోనైనా నటిస్తుందని రాశారు. ఇప్పుడు ఆ సినిమా వచ్చి రెండేళ్లు అవుతోంది. ఇప్పటివరకూ నేను మళ్లీ స్క్రీన్‌పై కనిపించలేదు. ఏ సినిమాకు సైన్ చేయలేదు. నేను సినిమాలు అంగీకరించలేదని నా గురించి అలా మాట్లాడిన వాళ్లు ఇప్పుడు వచ్చి క్షమాపణలు చెప్పరు. మాట్లాడేవారు ఎలాగైనా మాట్లాడతారంతే. నాకు నటన అంటే చాలా ఇష్టం. కానీ, అదే నా లక్ష్యం కాదు. 15 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీకి వచ్చాను. నేను డబ్బుకు ప్రాధాన్యం ఇచ్చే మనిషిలా కనిపిస్తాను. డబ్బును జాగ్రత్తగా ఖర్చు చేస్తాను.. కానీ, దానికి ప్రాధాన్యం ఇవ్వను. ఒకవేళ నేను అప్పటినుంచి ఇప్పటి వరకూ సినిమాలు చేస్తూ ఉన్నట్లైతే ఇప్పటికి చాలా మంచి పేరు వచ్చేదని రేణు చెప్పారు. తనకు ఇప్పుడు గొప్ప పాత్రలు వస్తున్నాయన్నారు. మహిళా ప్రాధాన్యం ఉన్న చిత్రాల్లో ఛాన్స్‌లు వస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అత్తగారి పాత్రకు ఓకే చేసినట్లు చెప్పారు. త్వరలోనే ఆ సినిమా ప్రారంభం కానుందన్నారు. అత్తాకోడళ్లకు సంబంధించిన కామెడీ చిత్రంగా అది రానున్నట్లు వెల్లడించారు. తనకు ఆధ్యాత్మిక మార్గం అంటే ఇష్టమని.. భవిష్యత్తులో సన్యాసం తీసుకునే అవకాశం ఉందని రేణూ దేశాయ్ చెప్పారు.

## రాజ్ నిడుమోరుతో సమంత దీపావళి

నటి సమంత, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. ఆ వార్తలకు మరింత ప్రాధాన్యం చేకూర్చేలా తాజాగా రాజ్‌తో కలిసి సమంత దీపావళిని సెలబ్రేట్ చేసుకున్నారు. రాజ్ నిడిమోరు కుటుంబంతో కలిసి ఆమె దిగిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. బాణసంచా కాలుస్తోన్న ఫొటోలను షేర్ చేసిన సామ్.. 'నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది' అని క్యాప్షన్ పెట్టారు. తరచూ వీరిద్దరూ కలిసి కనిపిస్తుండడంతో ఆ ఫొటోలు నెటిజన్‌లను ఆకర్షిస్తున్నాయి.రాజ్-డీకే సంయుక్తంగా తెరకెక్కించిన 'ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2', 'సిటడెల్: హనీ బన్నీ'లో సమంత నటించారు. ఆ సమయంలోనే రాజ్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ.. అధికారికంగా ఎక్కడా స్పందించలేదు. ఇక సినిమాల విషయానికొస్తే.. ఎన్నో రోజులుగా ఆమె అభిమానులు ఎదురుచూస్తోన్న 'మా ఇంటి బంగారం' త్వరలోనే ప్రారంభం కానుంది. దీనికి నందినిరెడ్డి దర్శకత్వం వహించనున్నారని సమాచారం.

# జమ్మికుంట ప్రైవేట్ హాస్పిటల్లో ఏం జరుగుతుంది?

- **ప్రైవేట్ హాస్పిటల్ లో పొద్దున్న బాగున్న పేషంట్ రాత్రి 8 అయ్యేసరికి సీరియస్ ఎలా అవుతున్నాడు?**
- **జమ్మికుంటలో మెడికల్ మాఫియా కు సహకరిస్తున్న జిల్లా వైద్య అధికారి ఎవరు?**

కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 21/అక్షరం న్యూస్:
జమ్మికుంట పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న గాని ఎవరు పట్టించుకోవడంలేదని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. అసలు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రిలో ఏం జరుగుతుంది? ఆస్పత్రులను వైద్యులు నడిపిస్తున్నారా లేక పెట్టుబడుదారుడు నడిపిస్తున్నారా అనే విధంగా ఉన్నాయి. పూర్తి వివరాల్లోకి వెళితే జమ్మికుంట పట్టణంలో ఉన్న కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ధనార్జనే ధ్యేయంగా ప్రజలను దోచుకుంటున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఏదైనా చిన్న రోగం వచ్చి ఆసుపత్రికి వెళితే నానా టెస్టుల పేరుతో డబ్బులను దండుకుంటున్నారని వాపోతున్నారు. ఆస్పత్రికి వెళ్లిన వెంటనే టెస్టులు చేసి మీకు అరోగ్య సమస్య ఉంది మన హాస్పిటల్ లో అడ్మిన్ అవ్వాలని




చెప్పి సాధ్యమైనంతవరకు వైద్యాన్ని అందిస్తాం కొంత డబ్బు అడ్వాన్స్ గా కౌంటర్లో చెల్లించి వస్తే ట్రీట్మెంట్ స్టార్ట్ చేస్తామని చెప్తున్నారు. తీరా డబ్బులు చెల్లించాక ఠాగూర్ సినిమాలో లాగా సాయంత్రం వరకు హడావిడి చేసి రాత్రి కాగానే చాలా సీరియస్ గా ఉంది మేము చెప్పిన హాస్పిటల్ కి తీసుకెళ్తే పేషెంట్ కి ఎలాంటి హాని ఉండదని రోగులతో ఉండే కుటుంబ సభ్యులకు చెప్పి అప్పటికప్పుడు హైరానా సృష్టించి ప్రైవేట్ అంబులెన్స్ ని హాస్పిటల్ తరఫున ఏర్పాటు చేసి అందిన కాడికి డబ్బులు దండుకుంటున్న గాని జిల్లా వైద్య అధికారులు పట్టించుకోకపో వడానికి కారణం ఏంటి ..!అందులో జిల్లా అధికారుల ప్రమేయం ఎంతవరకు ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జమ్మికుంటలో జరుగుతున్న మెడికల్ మాఫియా పై ఒక కన్నేసి పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అనుమతి ఒక పేరుతో వైద్యం మరో పేరు పెట్టుకొని ఇష్టం వచ్చిన రీతిగా మెడికల్ మాఫియా పాల్పడుతున్న వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి హాస్పటల్ యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే తప్ప ఇలాంటివి పునరావృత్తం కాకుండా ఉంటుందని ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.




# రోహిత్, కోహ్లీలతో నా రిలేషన్ మారలేదు

**వన్డే కెప్టెన్‌గా ఎంపికైన శుభ్‌మన్ గిల్**

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో తనకున్న రిలేషన్ గురించి వన్డే కెప్టెన్‌గా ఎంపికైన శుభ్‌మన్ గిల్ స్పందించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో తన రిలేషన్ గతంలోలాగే ఉందని, తనకు ఏ అవసరం వచ్చినా ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లను సంప్రదించడానికి వెనుకాడనని గిల్ తెలిపాడు. సోషల్ మీడియాలో ఇటీవల వస్తున్న కథనాలపై ఈ విధంగా స్పందించాడు. భారత వన్డే జట్టుకు కెప్టెన్‌గా ఎంతో విజయవంతమైన రోహిత్ శర్మ స్థానాన్ని గిల్ భర్తీ చేశాడు. అప్పటి నుంచి ఇద్దరు దిగ్గజ ఆటగాళ్ల రోహిత్, కోహ్లీల భవిష్యత్తుపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆదివారం పెర్త్ వేదికగా ప్రారంభం కానున్న ఆస్ట్రేలియాతో మూడు మ్యాచ్‌ల సిరీస్ భారత వన్డే కెప్టెన్‌గా గిల్ తొలి సిరీస్.స్వాన్ నది ఒడ్డున మ్యాచ్‌కు ముందు మీడియా సమావేశానికి హాజరుకావడం చాలా అసాధారణం. "బయట ఒక విషయం నడుస్తోంది, కానీ రోహిత్‌తో నాకున్న రిలేషన్‌లో ఏమీ మారలేదు. నేను ఏదైనా అడగాలనుకుంటే, సలహా కోరాలని భావిస్తే కచ్చితంగా రోహిత్ ను సంప్రదిస్తాను. పిచ్ స్వభావం గురించి సలహా కావాలన్నా, మ్యాచ్ గురించి అయినా రోహిత్ సహాయం చేస్తాడు" అని సిరీస్ ప్రారంభానికి ముందు గిల్ అన్నాడు. "నాకు విరాట్ భాయ్, రోహిత్ భాయ్‌లతో మంచి అనుబంధం ఉంది. నేను వెళ్లి ఈ పరిస్థితుల్లో కెప్టెన్ అయితే మీరేం చేస్తారు, ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని



నిర్మొహమాటంగా అడుగుతాను. సలహాలు ఇవ్వడానికి వారిద్దరూ ఎప్పుడూ వెనుకాడరు. 25 ఏళ్ల కెప్టెన్‌ను. నామీద పెద్ద బాధ్యత ఉంది. ఇద్దరు మాజీ కెప్టెన్ల నుండి చాలా మద్దతు అవసరం. టీమ్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలి, ఏ రకంగా నిర్ణయాలు తీసుకుని జట్టును ముందుకు తీసుకెళ్లాలనే దానిపై విరాట్ భాయ్, రోహిత్ భాయ్‌లతో నేను చాలాసార్లు మాట్లాడాను. వారి అనుభవాలు మాకు సహాయపడతాయి' అని గిల్ పేర్కొన్నాడు. "మహీ భాయ్ (ఎంఎస్ ధోని), విరాట్, రోహిత్ అందించిన వారసత్వం, ఎన్నో అనుభవాల నుంచి నేర్చుకున్న విషయాలు చాలా ఉన్నాయి. వారి అనుభవం, నైపుణ్యం చాలా గొప్పది. వారి ఆట చూస్తూ పెరిగాను. వారిని నేను ఆరాధించేవాడిని, అది నన్ను ప్రేరేపిస్తుంది. అలాంటి దిగ్గజాలు నా సారథ్యంలో ఆడటం గొప్ప గౌరవంగా భావిస్తాను. జట్టుకు ఏ విధంగా మెస్సేజ్ ఇవ్వాలి. ఆటగాళ్లలో ఎలా కమ్యూనికేషన్ జరపాలి అనే విషయంపై రోహిత్, కోహ్లీలను అడిగి తెలుసుకున్నాను. వారితో కలిసి ఆడినప్పుడు కొన్ని విషయాలు నేర్చుకున్నాను. ఆస్ట్రేలియాతో సిరీస్ లో వారు ప్రత్యేకంగా నిలుస్తారు. రోహిత్, కోహ్లీలు దాదాపు 20 సంవత్సరాలుగా భారత క్రికెట్‌కు సేవలందించారు. వారి అనుభవాన్ని రిపీట్ చేయలేం. కానీ వ్యక్తిగతంగా, తనపై ఎంత ఎక్కువ బాధ్యత ఉంటే, అంత బాగా ఆడతానని నమ్ముతాను. కెప్టెన్సీ అనే అదనపు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తాను.నేను ఒత్తిడిలో రాణిస్తాను, నా అత్యుత్తమ ఆట బయటకు వస్తుంది. బ్యాటింగ్ చేసినప్పుడు బ్యాటర్‌గా ఆలోచిస్తాను, ఆపై బెస్ట్ నిర్ణయం నిర్ణయాలు తీసుకుంటాను. ఒక బ్యాటర్‌గా, నేను కెప్టెన్‌లా ఆలోచించడానికి మాత్రం ప్రయత్నించను. అలా చేస్తే ఒత్తిడి పెరుగుతుంది. దాంతో స్వేచ్ఛగా ఆడలేం. మన అత్యుత్తమ ఆట ప్రదర్శించలేమని" ఆసీస్ తో వన్డే సిరీస్‌కు ముందు మీడియాతో మాట్లాడుతూ భారత వన్డే కెప్టెన్ గిల్ కీలక విషయాలు వెల్లడించాడు.


# శృతి మించుతున్న సోషల్ మీడియా

**హీరోయిన్ల పెళ్లిళ్లపై అసత్య ప్రచారాలు**

సోషల్ మీడియ ఆప్రచారంతో ఒక్కోసారి సినీతారల జీవితాలు ప్రమాదంలో పడుతుంటాయి. ముఖ్యంగా పెళ్లి విషయంలో ఇది ఎతంగానో వారి వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. ఇదేదీ పట్టించుకోకుండా విమర్శకులకు దీనిని ఎంజాయ్ చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల తీరు కారణంగా ఇప్పుడు హీరోయిన్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. సత్యమిది. ప్రజలను ఎక్కువగా ఆకర్షించేవి సినిమాలు, రాజకీయాలు. సామాజిక మాధ్యమాల వేదికగా వీటిపై చర్చకు అడ్డూ, అదుపు ఉండదు. చాలావరకూ సినిమా హీరోలు, హీరోయిన్లు వీటి గురించి పెద్దగా పట్టించుకోరు. ఎవరి సినిమాల్లో వాళ్లు బిజీగా ఉంటే, జనాలు మాత్రం వాళ్ల పెళ్లిళ్లు, హనీమూన్‌లు, వారి బిడ్డల నామకరణాలతో ఊపిరి సలపని అప్‌డేట్స్‌తో బిజీగా ఉంటున్నారు. ఓ రకంగా తమ సరదా తీర్చుకోవడం తప్ప నిజానిజాలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. గత కొన్నేళ్లుగా ఇవీ శ్రుతి మించిపోతున్నాయి. అందుకే పలువురు తారలు గట్టిగానే బదులిస్తున్నారు. పెళ్లికాని అగ్ర కథానాయికల్లో త్రిష ఒకరు. దీంతో త్రిష పెళ్లి ఎప్పుడూ హాట్ టాపికే. ఈ క్రమంలో ఇటీవల ఆమె పెళ్లి వార్తలు



సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో త్రిష కాస్త ఘాటుగానే స్పందించారు. 'నాకోసం నా జీవితాన్ని ప్లాన్ చేస్తున్న వాళ్లను నేను ప్రేమిస్తా. హనీమూన్ షెడ్యూల్ కూడా చెబుతారేమోనని వేచి చూస్తున్నా' అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఇక పెళ్లయిన హీరోయిన్ గురించి అయితే, ఆమె గర్భిణి అంటూ పోస్టులు పెట్టి, నానా హంగామా సృష్టిస్తుంటారు. ఇలాంటి వ్యాఖ్యలే మరోసారి ఆమె చెవిన పడటంతో సోనాక్షి తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. 16నెలలకు పైగా గర్భిణిగా ఉండటం వరల్డ్ రికార్డు ఉదర



భాగంపై చెయ్యి వేసి ఫొటో దిగినందుకు ఇలాంటి వదంతులు సృష్టించారు. వాటికి మా సమాధానం ఇదే' అంటూ ఈ ఫొటోను పంచుకున్నారు. తెలుగు హీరోయిన్ అంజలిది అదే పరిస్థితి. 'నాకు తెలియకుండానే ఇప్పటికి నాలుగుసార్లు పెళ్లి చేశారు. ఇప్పుడు ఐదోసారి చేస్తున్నారు. నేను కూడా సోషల్ మీడియాలో దీని గురించి విన్నాను. నేను పెళ్లి చేసుకొని వేరే ఇంట్లో ఉంటున్నట్లు రాశారు. వాళ్లకు తెలియని విషమేమిటంటే నేను అవుట్ డోర్ షూటింగ్స్‌లోనే ఎక్కువగా ఉంటున్నా. ఆ వార్తకు, నాకు ఎలాంటి సంబంధం లేదు. అది ఫేక్ న్యూస్. పెళ్ళైతే చేసుకుంటా.. కానీ ఇప్పుడు కాదు. దానికి కొంచెం టైమ్ ఉంది' అంటూ వివరణ ఇచ్చుకోవాల్సి



వచ్చింది. ఇదే పరిస్థితి మృణాళ్ ఠాకూర్ ఎదుర్కొన్నట్లు తెలిపింది. 'నా స్నేహితులు, స్టైలిస్ట్ డిజైనర్లు, బంధువులు వరుసగా ఫోన్‌కాల్స్ చేసి తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకుంటున్నావా? అని అడుగుతున్నారు. ఆ అబ్బాయి ఎవరో నాకూ తెలుసుకోవాలని ఉంది. ఈ ఫన్నీ రూమర్ గురించి ఏం మాట్లాడాలో కూడా తెలియట్లేదు. త్వరలోనే పెళ్లవుతుంది. అయితే.. వరుడిని మీరే వెతికిపెట్టి నాకు చెప్పండి. కల్యాణ వేదిక, ఆ లోకేషన్ వివరాలు కూడా పంపండి. సరేనా? అని వ్యంగ్యంగా సమాధానమిచ్చారు. ఇక ఈ జాబితాలో తమన్నా, శ్రుతిహాసన్, అనుపమ పరమేశ్వరన్, సాయిపల్లవి చాలామంది హీరోయిన్స్ ఉన్నారు. 'మాకు పెళ్లి కుదిరితే, మేమే చెబుతాం' అంటూ వాళ్లు మొత్తుకున్న సందర్భాలెన్నో. తెలుగు అగ్ర కథానాయకుడు ప్రభాస్, కథానాయిక అనుష్కలకు అయితే, సోషల్‌మీడియా ఎన్నిసార్లు పెళ్లి చేసిందో లెక్కేలేదు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609